# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

ఆదివారం 16 నవంబర్ 2025 | 16 పేజీలు




## నేలరాలిన అరుదైన రెవెన్యూ తార

రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ తహసిల్దార్ సీతారామారావు మృతి.. రిటైర్డ్ అయిన విధుల పట్ల అంకితభావం... ఆయన సొంతం

8లో



# ఆజాద్ లొంగుబాటు!

మూడురోజులుగా హైదరాబాద్‌లోనే గొప్యంగా ఉంచిన పోలీసులు

నేడో రేపొ లొంగుబాటుపై క్లారిటీ.. అదే బాటలో మరికొందరు అగ్రనేతలు.. ఏరియా కమిటీ దళ కమిటి సభ్యులు

అదే బాటలో మావోయిస్టు రాష్ట్ర కమిటి సభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి గా పనిచేస్తున్న కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్ మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు టెక్నికల్ టీం ఇంచార్జీ రమేష్ లు లొంగిపోనున్నట్లు తెలిసింది.

చర్ల,నవంబర్ 15, (ప్రభాతవార్త) : మావోయిస్టు ఉద్యమం తెలంగాణాలో చివర దశకు చేరింది అని స్పష్టం అవుతుంది.తాజా పరిస్థితులను బట్టి చూస్తే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శిగా భాధ్యతలు నిర్వ హించిన యాపా నారాయణ అలియాస్ హరి భూషన్ కరోనా కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే.భర్త మృతితో ఉద్యమ బాట వీడిన శారదక్క లొంగిపొయి ప్రజా జీవనం గడుపుతుంది. హరిభూషన్ తర్వాత తెలంగాణా రాష్ట్ర ఇంచార్జిగా భాధ్యతలు చేపట్టిన చంద్రన్న మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ఉద్యమాన్ని వీడి ఇటీవల డిజిపి ఎదుట లొంగిపాయారు.

2లో

4 లో



## బిర్సా ముండా - ఆదివాసీ స్వేచ్ఛా

# హక్కుల సింహగర్జన

ఆయన జయంతోత్సవం ఆదివాసుల గౌరవ దినం బిర్సా ముండా అడుగుజాడల్లో నడవాలి ప్రజా ప్రభుత్వంలో ఆదివాసులకు పెద్దపీట మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

భద్రాచలం ప్రభాతవార్త : బిర్సా ముండా మనకు నేర్పింది అణచివేతకు లొంగొద్దు స్వాభిమానాన్ని రక్షించు సంస్కృతిని కాపాడు హక్కుల కోసం గళం విప్పు ఐక్యతే శక్తి అని గిరిజనుల కోసం చిన్నతనంలోనే ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి బిర్షముండా అని తెలంగాణ రాష్ట్రం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు మరియు లింగమార్పిడి సాధికారత శాఖ మం త్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో రాష్ట్రస్థాయి జెన్ జాతీయ గౌరవ దివస్ మరియు 150 జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## జీవనశైలిలో స్వల్ప మార్పులతో

# మధుమేహం నియంత్రణ..

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



ఖమ్మం వైద్య విభాగం,నవంబర్15(ప్రభాత వార్త) మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్స వం సందర్భంగా మధుమేహం ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

2లో

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

టీజిఈ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు

2లో




# ఆజాద్ లొంగుబాటు!

## మూడురోజులుగా హైదరాబాద్ లోనే
## గోప్యంగా ఉంచిన పోలీసులు
## నేడో రేపో లొంగుబాటుపై క్లారిటీ
## అదే బాటలో మరికొందరు అగ్రనేతలు
## ఏరియా కమిటీ దళ కమిటి సభ్యులు

**చర్ల,నవంబర్ 15, (ప్రభాతవార్త)**

మావోయిస్టు ఉద్యమం తెలంగాణాలో చివర దశకు చేరింది అని స్పష్టం అవుతుంది.తాజా పరిస్థితులను బట్టి చూస్తే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి గా భాద్యతలు నిర్వహించిన యాపా నారాయణ ఆలియాస్ హరిభూషన్ కరోనా కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే.భర్త మృతితో ఉద్యమ బాట వీడిన శారదక్క లొంగిపొయి ప్రజా జీవనం గడుపుతుంది.హరిభూషన్ తర్వాత తెలంగాణా రాష్ట్ర ఇంచార్జిగా భాద్యతలు చేపట్టిన చంద్రన్న మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ఉద్యమాన్ని వీడి ఇటీవల డిజిపి ఎదుట లొంగిపొయారు.అదే బాటలో మావోయిస్టు రాష్ట్ర కమిటి సభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి గా పనిచేస్తున్న కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు టెక్నికల్ టీం ఇంచార్జీ రమేష్ లు లొంగిపొనున్నట్లు తెలిసింది.అజాద్ తోపాటు మరికొంత మంది ఏరియా కమిటి సభ్యులు దళ సభ్యులు కూడా ఆయనతోపాటు లొంగిపొవడానికి సిద్దం అయినట్లు సమాచారం.ఇప్పటికే ఆజాద్ రమేష్ లు మధ్యవర్తుల ద్వారా పొలీసు ఉన్నతాధికారులను సంప్రదించి హైదరాబాద్ చేరినట్లు తెలిసింది.ప్రస్తుతం ఆజాద్ పొలీసుల సంరక్షణలో ఉన్నాట్లు సమాచారం.ఆజాద్ టీమ్ లోని మిగిలిన సభ్యులు కూడా వచ్చిన తర్వాత లోంగుబాటుపై పొలీసులు క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.సోమవారం ఈ విషయం పై స్పష్టత వస్తుంది.ఆజాద్ చంద్రన్న బండి ప్రకాష్ బాటలోనే మరో అగ్రనేత లొంగుబాటు సిద్దం అవుతున్నట్లు సమాచారం ఇప్పటికే ఆ దిశగా ఇంటిలిజెన్సీ వర్గాలు సంప్రదింపులు జరుతున్నట్లు తెలుస్తుంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టు నేతలు లొంగిపొవాలని పిలునిచ్చిన విషయం తెలిసింది.చత్తీస్‌గఢ్ లో



ఆపరేషన్ కాగార్ తో ఉద్యమం అంతిమ దశకు చేరుకుంటున్న సమయంలో ఆ ప్రభావంతో రాష్ట్రంలో మావోయిస్టు లొంగుబాట్లు సంచలనం కలిగిస్తున్నాయి. తెలంగాణా కమిటిలో ఇప్పటికే 60 మంది సభ్యులు ఉండగా వీరిలో సగం మంది వరకు లొంగుబాటు సిద్ధం అయినట్లు తెలిసింది.చీవీరందరూ రాజధానికి చేరుకున్న తర్వాత లొంగుబాటుపై పొలీసులు స్పష్టత నిచ్చే అవకాశం లేకపొలేదు.మూడు దశాబ్ధాల ఉద్యమానికి తెములుగు జిల్లా గోవిందరావు పేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మూడు దశాబ్ధాల క్రితమే ఉద్యమంలోకి వెళ్లాడు.పార్టీలో అంచెలంచెలుగాఎదిగి రాష్ట్ర కమిటీ సభ్యుడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్( బికే ఏఎస్ ఆర్) కార్యదర్శి గా భాద్యతలు నిర్వహించాడు.హరిభూషన్ తర్వాత రాష్ట్ర కమిటీ కార్యదర్శి పదవి కోసం బడే చొక్కరావు (దామోదర్ ) ఆజాద్ మద్య పొటీ నెలకొంది.దీంతో కేంద్రకమిటి జోక్యం చేసుకొని చంద్రన్న ను ఇంచార్జిగా కొనసాగించింది.తర్వాత ఆ బాద్యతలను దామోదర్ కి అప్పగించారు.ఆ సమయంలో ఇరువురి మద్య ఆదిపత్య పొరు నడిచినట్లు తెలిసింది.ప్రస్తుతం దామోదర్ తో ఉన్న విభేదాల కారణం ఉద్యమంలో వచ్చిన లోటుపాట్ల కారణంగానే లొంగిపొతున్నట్లు తెలిసింది.గత నాలుగు ఐదు నెలలుగా ఉద్యమానికి దూరంగా ఉండి ప్రస్తుతం లొంగిపొతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.ఆజాద్ పై 10 లక్షల రివార్డు ఉంది.అతని భార్య నగరం సుజాత ఉద్యమంలో ఉన్న సమయంలో అమెను పొలీసులు అరెస్టు చేసారు.బెయిల్ పై వచ్చిన అమె ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటుంది.ఆజాద్ తోపాటు మరో ముగ్గురు అన్నదమ్ములు ఉండగా ఒకరు మృతిచెందినట్లు తెలిసింది.టెక్నికల్ ఇంచార్జి రమేష్‌పెద్దపల్లి జిల్లా రామగుండం కు చెందిన రమేష్ 1999 ఉద్యమంలోకి వెళ్లి రాష్ట్ర కమిటి సభ్యుడు వరకు ఎదిగాడు.ప్రస్తుతం రాష్ట్ర కమిటి టెక్నికల్ ఇంచార్జిగా పనిచేస్తున్నాడు.ఇతని పై 5లక్షల రివార్డు ఉంది.

## జీవనశైలిలో స్వల్ప మార్పులతో

# మధుమేహం నియంత్రణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం .. జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించిన కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ డాక్టర్.శ్రీజ

**ఖమ్మం వైద్య విభాగం,నవంబర్15(ప్రభాత వార్త)** మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిరక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు.ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు.దైనందిన జీవితలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరంజిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.రామారావు మాట్లాడుతూ..మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ.. మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగా ఆరోగ్యం దెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. తొలుత ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్‌లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## వల్లభాయ్ పటేల్ అడుగుజాడలలో

# ప్రతి ఒక్కరు పయనించాలి...

### దిగ్విజయంగా యూనిటీ మార్చ్ పాదయాత్ర..
### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగు జాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని అలాగే ఈరోజు జన్జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండ జయంతి జరుపుకోవడం కూడా గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ మాట్లాడుతూ... యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్‌శ్రేష్ఠ భారత్ స్పూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.షేక్ అబ్దుల్ రెహ్మాన్, డి.వై.స్.ఓ పరంధామ రెడ్డి, ఎన్.సి.సి నయీబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డా.వేముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపాల్ పి.పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ , ప్రోగ్రాం ఆఫీసర్ కె. భాను చందర్, కన్వీనర్ పి.భిక్షపతి,కోకన్వీనర్ బి.గోపికృష్ణ, బి.ప్రభాకర్ రెడ్డి మరియు జాగృతి యూత్ అసోసియేషన్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ , మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడలో మధుమేహ నివారణ ర్యాలీ



*తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త*

ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో శనివారం తల్లాడలో ర్యాలీ, మానవహారం నిర్వహించి, ప్రజలకు మధుమేహ వ్యాధి నివారణ చర్యలు, పాటించాల్సిన ఆరోగ్య పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మధుమేహ వ్యాధి ప్రధాన లక్షణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్ కొత్తా పెద్ద పుల్లయ్య, ఝాన్సీ లక్ష్మి, భద్రమ్మ, స్టాఫ్ నర్స్ కళావతి, సిబ్బంది కృష్ణ, సురేష్, శ్రీనివాసరావు, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు



*తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు తల్లాడలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జక్కంపూడి కిషోర్, కాపా సుధాకర్ కేక్ కట్ చేసి, కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, తూము వీరభద్రరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రాయల రాము, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, దీవెల కృష్ణయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, అడపా అనిల్ మూకర ప్రసాద్, కటికి కిరణ్, భుక్యా అంజయ్య, మీర్జా బేగ్, సామినేని రామప్రారావు, మారెళ్ళ మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## కిష్టాపురంలో ఘనంగా ఇరుముడి

*తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో శబరిమలై తరలివెళ్ళగా ఇరుముడి సందర్భంగా అయ్యప్పభక్తుల బంధువుల, గ్రామస్థులతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కార్తీక మాస సహస్రదీపాలంకరణ వేడుక

*వైరా టౌన్ నవంబర్ 15 (ప్రభాత వార్త)*

వైరా లోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక బహుళ ద్వాదశి గోవత్స ద్వాదశిఈరోజు ఆదివారం సాయంత్రం గం"6:30 ని"లకు సామూహిక శ్రీ లక్ష్మీ నారాయణ పూజ, అమరనాథహిమలింగ అర్చన మంచు శివలింగ అభిషేకం. మరియు సహస్ర దీపాలంకరణ 1001 దీపాలు అత్యంత వైభవంగా జరుపబడునని ఆలయ అర్చకులు సతీష్ కుమార్ చార్యులు తెలిపారు. మరియు విశేషముగా ఐశ్వర్య, జ్ఞాన సిద్ధిప్రదకోటి దీపము మరియు ఇష్ట మోక్షసిద్ధి ప్రద శత సహస్ర లక్ష దీపం భక్తులు స్వహస్తాలతో జరిపే మహాభాగ్యము ఏర్పాటు చేయనైనది.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన జరిపి తీర్థ ప్రసాదము స్వీకరించి కార్తీక దామోదర్ని కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.



## 17న కామేపల్లిలో అయ్యప్ప మహా పడిపూజ, హోమగుండం ప్రవేశం

*కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*



కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 17న అయ్యప్ప మహా పడిపూజ, హోమగుండం ప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మొండ్రు పుల్లయ్య గురుస్వామి శనివారం తెలి పారు. అయ్యప్ప ట్రస్ట్ ( సేవా సమితి )ఆధ్వర్యంలో సోమవారం రాత్రి 7 గంటల కు మహా పడిపూజ, 9 గంటలకు హోమ గుండం ప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలి పారు. అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు సం బంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసి నట్టు తెలిపారు. కాగా ఆదివారం ఉద యం 8 గంటలకు కామేపల్లిలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పుల్లయ్య గురుస్వామి వెల్లడించారు.

## అనారోగ్యంతో పొట్టెమ్మ మృతి

*పెనుబల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*



మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్వి గా విధులు నిర్వర్తిస్తున్న పొట్టెమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఈ సందర్భంగా లంకాసాగర్ పిహెచ్ సి వైద్యులు, సిబ్బంది పొట్టెమ్మ పార్థీవదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు..

*.సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాత వా*



సత్తుపల్లి నుండి సైకిల్ పై తిరిగి ఇంటికి వెళుతున్న వ్యక్తిని లారీ ఢీకొనటంతో తీవ్ర గాయాలైన సంఘటన సత్తుపల్లి సమీపంలోని జెవిఆర్ పార్కు వద్ద శనివారం జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని తాళ్లమడ గ్రామానికి చెందిన ఓ బిల్లానేని గోపాలరావు సైకిల్ మీద సత్తుపల్లి నుండి ఇంటికి వెళ్ళుచుండగా వెంగళరావు పార్కు సమీపంలో రాగానే ఎదురుగా వచ్చి లారీ ఢీకొట్టం దాంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఢీ కొట్టిన లారీ సమీపంలో ఉన్న వ్యక్తులు కేకలేస్తున్న ఆపకుండా కొద్ది దూరం సైకిల్ లిస్తుని ఈడ్చి కెల్లటంతో గోపాలరావుకి కాలు ఫ్రాక్చర్ అయ్యి తీవ్ర గాయాలు అయ్యాయి. బంధువులు సత్తుపల్లిలోని ప్రైవేట్ హాస్పటల్ తరలించి గోపాలరావుని వైద్య చికిత్స చేయిస్తున్నారు. ప్రమాద విషయం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బంధువులు తెలిపారు.

## జోరుగా అక్రమ ఇసుక రవాణా...

### రెండు లారీలు, ఓ ట్రాక్టర్ ను పట్టుకొన్న రెవిన్యూ అధికారులు



*పాల్వంచ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:*

భద్రాచలం రహదారి నుండి పాల్వంచ వైపునకు అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నటీజీ 28 టీ 2604, టీజీ 28 గ1818 అను నెంబర్ లు గల రెండు టిప్పర్ లను ఇందిరా కాలనీ పెట్రోల్ బంక్ సమీపంలో ఆర్ఐ లు రవి కుమార్, నలిన్ కుమార్ లు పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. శ్రీనివాస కాలనీ వైపు నుండి పాల్వంచ కు వస్తున్న ఓట్రాక్టర్ ను సైతం పట్టుకొన్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేశారు.



## నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ రోటవేటర్ కింద వ్యక్తి పడి మృతి





*వైరా రూరల్ నవంబర్ 15 (ప్రభాతవార్త )*

వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన వాకదాని వెంకన్న పంట పొలంలో ట్రాక్టర్ రోటవేటర్తో దుక్కి దున్నుతుండగా ట్రాక్టర్ పై కూర్చున్న యువకుడు చిర హరీష్ ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు ట్రాక్టర్ నేర్చుకోవాలనే కుతూహలంతో అదే గ్రామానికి చెందిన చిర్రా హరీష్(25) డ్రైవర్ అప్పారావు తో కలిసి పొలానికి వెళ్ళాడు. అప్పారావు ట్రాక్టర్ నడుపుతూ రోటవేటర్ వేసే సమయంలో హరీష్ ట్రాక్టర్ ఇంజన్ వెనుక ఉన్న బల్లపై కూర్చున్నాడు. ప్రమాదవశాత్తు హరీష్ ఆ బల్ల పై నుంచి జారి ట్రాక్టర్‌కు రోటవేటర్ కు మధ్య పడిపోయాడు. దీంతో అతని పై నుంచి రోటవేటర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రోటవేటర్ అతనిపై నుంచి వెళ్లడంతో మృతదేహం ఛిద్రమై గుర్తు పట్టని విధంగా మారింది. ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసారు ఎస్సై పి.రామారావు మాట్లాడుతూ పుణ్య పురం గ్రామంలో పంట పొలంలో ట్రాక్టర్ దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై కూర్చున్న యువకుడు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు పంట పొలాలను ట్రాక్టర్లతో సాగు చేస్తున్న రైతులు జాగ్రత్తలు పాటించాలని కోరారు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు

## వెంకయ్య మృతి తీరని లోటు



*కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*

కొత్త లింగాల గ్రామా నికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకు లు గాజుల వెంకయ్య (80) మృతి చెందా రు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతూ మృతి చెం దారు. వెంకయ్య మృతదేహంపై లింగాల మాజీ ఎంపీటీసీ సభ్యులు, మండల కాంగ్రె స్ నాయకులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, కొత్త లింగాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షు లు ఇట్టా శ్రీనివాసరావు శనివారం పూల మాలవేసి నివాళులర్పించారు. వెంకయ్య మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. మృతుడు వెంకయ్య గాజుల ముత్యమ్మ భర్త. ఈ కార్యక్రమంలో బొందల వెంకటేశ్వర్లు, తోటకూరి శ్రీనివాసరావు, పగిడిపల్లి కాటయ్య, పగిడిపల్లి ప్రభాకర్, పాటిబండ్ల ప్రసాద్, ఆలోత్ శివ, నూకల కుమారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రాజకీయ పక్షాల నాయకులు, పాల్గొన్నారు.

## సీతారాములు నాయక్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

*కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*



అబ్బాస్ పురం గ్రామానికి చెందిన మూడు సీతారాములు నాయక్‌కు బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, మండల నాయ కులు అంబటి పూడి వెంకన్న, ఆధూరి ప్రసాద్ శనివారం నిర్వహించిన ఆయన దశ దిన కార్యక్రమం లో పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పిం చారు. ఈ కార్యక్రమంలో అంబ టిపూడి వెంకటయ్య, ధారావత్ నాగేశ్వరావు, దారావత్ రవి, బానోత్ గోపీ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా - ఆదివాసీ స్వేచ్ఛా హక్కుల సింహగర్జన

**- ఆయన జయంతోత్సవం... ఆదివాసుల గౌరవ దినం**

**- బిర్సా ముండా అడుగుజాడల్లో నడవాలి**

**- ప్రజా ప్రభుత్వంలో ఆదివాసులకు పెద్దపీట**

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





భద్రాచలం ప్రభాతవార్త :

బిర్సా ముండా మనకు నేర్పిందిఅణచివేతకు లొంగొద్దు స్వాభిమానాన్ని రక్షి ంచు సంస్కృతిని కాపాడు హక్కుల కోసం గళం విప్పు ఐక్యతే శక్తి అని గిరిజనుల కోసం చిన్నతనంలోనే ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి బిర్షముండా అని తెలంగాణ రాష్ట్రం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, సీనియర్ పౌరులు మరియు లింగమార్పిడి సాధికారత శాఖ మం త్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో రాష్ట్రస్థాయి జెన్ జాతీయ గౌరవ దివస్ మరియు 150 జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమానికి ప్రారంభానికి ముందు జ్యోతి వెలిగించి మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి తెలంగాణ గీతం ఆలపించిన అనంతరం ఆయన మాట్లాడుతూదేశవ్యాప్తంగా గిరిజన గౌరవ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, బిర్ష ముండా గిరిజన తెగకు చెందిన సాధారణ కుటుంబంలో జన్మించిన బిర్సా, చిన్న వయసులోనే అసాధారణ నాయకత్వ లక్షణాలు చూపించాడని,ధర్తి అబ్బా ఆధ్యాత్మిక, సామాజిక నాయకత్వంగిరిజనులు ఆయనను "ధర్తి అబ్బా" (భూమాత తండ్రి) గా, రక్షకుడిగా గౌరవించారని,సమాజంలోని నిద్రించిన ఆత్మగౌరవాన్ని మేల్కొలిపి గిరిజనుల ఐక్యత, విశ్వాస సమానత్వం కోసం పనిచేశారని ఆయన అన్నారు.ఖిఖిబిర్సాయిల్ఖి అనే కొత్త సంస్కృతిభక్తిసామాజిక ఉద్యమాన్ని స్థాపించి గిరిపోరాట సంఘాలన్నింటిని ఏకం చేశారని అన్నారు.బిర్ష ముండా నాయకత్వంలో బ్రిటిష్ వలస పాలనను కుదిపేసిన "ఉలుగులాన్" మహా గర్జన ఇది కేవలం తిరుగుబాటు కాదని, భూమి హక్కులు, సంస్కృతి, స్వేచ్ఛ, గిరిజన గౌరవాన్ని కాపాడేందుకు సాగిన పవిత్ర విప్లవమని, అరణ్యాల భౌగోళిక పరిజ్ఞానాన్ని ఆయుధముల ఉపయోగించాడని ఆయన అన్నారు. అరణ్యాల భౌగోళిక పరిజ్ఞానాన్ని ఆయుధం లో ఉపయోగించి ప్రజల ఐక్యత నైతిక ధైర్యం స్వేచ్ఛ సంకల్పం ఇవన్నీ కలిసి అజయ్ శక్తిగా మారాయని, బ్రిటిష్ సేనలు భయపడే స్థాయిలో బిర్ష వ్యూహాలు ప్రభావం చూపాయని అన్నారు. మనభూమి మనదే మన స్వేచ్ఛ మన హక్కు బిర్ష నినాదమని, బ్రిటిష్ బూకబ్జాలను ఎదిరిస్తూ, భూమిపై గిరిజనుల సొంత హక్కును ప్రపంచానికి వినిపించాడని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు బిర్ష ముండ పేరు నేడు భారతదేశానికే కాదు ప్రపంచ స్వదేశీ ఉద్యమాలకు ధైర్యం ఇచ్చే చిహ్నంగా నిలిచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జన జాతీయ గౌరవ దివస్ గా ప్రకటించడం ఆయన చరిత్ర పోరాటానికి ఇచ్చిన అత్యున్నత గౌరవమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన ఆదివాసి దళిత దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు బిక్షం ఉండ స్ఫూర్తిని ఆధారంగా తీసుకొని భూమి హక్కులు విద్య ఉపాధి గిరిజనులకు ప్రత్యేక రక్షణ ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంటుందని అన్నారు. గిరిజన సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో గర్వించదగ్గ పురోగతి సాధించిందని, రాష్ట్రంలో 2145 గిరిజన విద్యా సంస్థలు, 1.5 లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 95.66శాతం, 275 పాఠశాలల్లో 100 శాతం రిజల్ట్ సాధించడం జరిగిందని అన్నారు. ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో పదవ తరగతిలో 99.92 శాతం ఫలితాలు సాధించి జాతీయస్థాయిలో అగ్రగామియ నిలిచాయని, గిరిజన పిల్లలు జేఈఈ, నీట్, ఐఐటి, క్లాట్,ఎన్డీఏ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రతిభ కనపరుస్తున్నారని అన్నారు. అలాగే 1.31 లక్షల విద్యార్థులకు స్కాలర్షిప్ అందిస్తున్నామని, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ ద్వారా 400 మంది గిరిజన విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యకు తోడ్పాటు అందిస్తున్నామని, కళ్యాణ లక్షి ్మ పథకం ద్వారా 39, 470 కుటుంబాలకు మద్దతు ఇస్తున్నామని అన్నారు.1198 రోడ్ల నిర్మాణంలో 332 గ్రామాలకు కనెక్టివిటీ చేయడం కొరకు 2107 కోట్లు పెట్టుబడి పెట్టామని, 3043 విద్య మౌలిక వసతుల పనులు మరియు కొత్త భవనాలు, హాస్టల్ల మరమ్మత్తుల కొరకు కేటాయించామని, ట్రైకార్ ద్వారా నిరుద్యోగ గిరిజనులు 30 వేల కోట్ల రూపాయలు కేటాయించామని, ఐ ఎస్ బి తో కలిసి ఎస్టీ ఇంటర్ ప్రిన్సుషిప్ మరియు ఇన్నోవేషన్ ప్రారంభిస్తున్నామని 6.7 లక్షల ఎకరాలకు పోడు హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, అలాగే గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభందించిన జోడేఘాట్, మేడారం, భద్రాచలం వంటి కేంద్రాల్లో మ్యూజియంల అభివృద్ధి, గిరిజన జాతరలకు సాంప్రదాయ కళలకు భాషలకు ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని, కొండరెడ్ల గ్రామాలలో నివసిస్తున్న పి వి టి జి గిరిజనులకు పీఎం జన్మన్ క్రింద పెద్ద ఎత్తున ఆధార్, బ్యాంక్ అకౌంట్లను, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నామని అన్నారు. దూర ప్రాంతాలకు అవసరమైన ఆరోగ్య నెట్వర్క్ సదుపాయాలు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొస్తున్నామని అన్నారు. భగవాన్ బిర్ష ముండా మనకు ఇచ్చిన శక్తి ధైర్యం స్వాభిమానం హక్కుల పోరాటం ప్రభుత్వం కూడా అదే మార్గంలో అదే స్ఫూర్తితో పనిచేస్తుందని ప్రతి గిరిజన కుటుంబం భద్రంగా జీవించాలని గౌరవంగా ఎదగాలని అభివృద్ధి అవకాశాలు అన్నారు. అనంతరం నీట్ మరియు జేఈఈ లో ఉత్తమ ఫలితాలు సాధించి వేరువేరు చోట్ల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లాప్టాప్ లు అందించారు. విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సంస్కృత కార్యక్రమాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టి సి ఆర్ టి ఐ డైరెక్టర్ సమజ్వాల, అసిస్టెంట్ డైరెక్టర్ పివి పద్మ, జిఎం శంకర్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరవ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదీవాసిల సంక్షేమం,అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్..**

**- పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది**

**ఏఎస్పీ విక్రాంత్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని గుత్తి కోయ గ్రామమైన ముల్కనాపల్లి కొత్త గుంపు లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి నరేందర్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ గోతి కోయ గ్రామాన్ని సందర్శించారు. దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య , ఎస్సై గణేష్ ఇతర పోలీస్అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు దోమ తెరలు, ప్లాస్టిక్ గృహోపకరణాలు, పిల్లలకు పుస్తకాలు, పెన్నులు మరియు యువతకు వాలీబాల్, నెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ.... ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమల వలన డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆదివాసిల సంక్షేమం అభివృద్దే పోలీసుల లక్ష్యం

**- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్**

చర్ల నవంబర్ 15, ( ప్రభాతవార్త ) :



ఆదివాసీ ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ( ఓఎస్డీ)ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు.ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఛత్తీస్ ఘడ్ సరిహద్దు గ్రామాలైన బక్కచింతలపాడు కిష్టారంపాడు వీరాపురం రాళ్ళపురం గ్రామాలకు చెందిన 250 కుటుంబాలకు నెస్లే కంపెనీ సహకారంతో నిత్యవసర వస్తువులు అందజేసారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య వైద్యం రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదివాసి ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమల వలన డెంగీ మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరించ వద్దని తెలిపారు.

## గ్రీన్ భద్రాద్రి సేవలు అమూల్యం

**- కమలా రాజశేఖర్**



**భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :** గ్రీన్ భద్రాద్రి ఆద్వర్యంలో భద్రాచలం పట్టణం లోని శివానంద ఆశ్రమం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్య అతిధి, లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షురాలు కమలా రాజశేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం గత 14 సంవత్సరాలుగా భద్రాచలం పట్టణంలో వేలాది మొక్కలు నాటి, వాటిని వృక్షాలుగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రి దేనని, మొక్కలు నాటే భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, మనమందరం విరివిగా చెట్లు నాటాలని, వృక్షాలు లేకపోతే, మానవ మనుగడే ప్రశ్నార్ధకం అవుతుందని, గ్రీన్ భద్రాద్రి సంస్థ వారు గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా కడియం నర్సరీ నుండి పెద్ద మొక్కలు తెప్పించి,అట్టి మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షి స్తూ నేడు భద్రాచలం పట్టణాన్ని పచ్చని భద్రాద్రిగా మార్చారని, భద్రాచలం పట్టణ ప్రజలకు, సీతారాముల దర్శనార్ధం పట్టణానికి వచ్చే భక్తులకు చల్లటి నీడని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నారని భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం వారి సహకారం కూడా ఉంటుందని, భద్రాచల పట్టణాన్ని మనందరం కలిసి హరిత భద్రాద్రిగా మారుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టే లలిత, లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం సెక్రటరీ ఎం. సిద్దారెడ్డి, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ గోళ్ళ భూపతిరావు, డాక్టర్ విజయరావు, డాక్టర్ శివరామ కృష్ణప్రసాద్, జీయర్ మఠం అధ్యక్షులు లయన్ గట్టు వెంకటాచార్య, లయన్ జె.వివేకానంద గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను అందిపుచ్చుకొని వివిధ రకాల డిజిటల్ సేవలు...

**- సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్**

కొత్తగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:

వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడం లో భాగంగా సాంకేతికతను అందిపుచ్చుకొని వివిధ రకాల డిజిటల్ సేవలు అందిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్ తెలిపారు. వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా టిజిఎన్పిడిసిఎల్ యాప్ ను రూపొందించడం జరిగిందని, 20 ఫీచర్లతో ఈ యాప్ ఉందని అన్నారు. మొదట వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్, ఐఫోన్ లో ప్లేస్టోర్ లో టిజిఎన్పిడిసిఎల్ అని టైపు చేసి డౌన్ లోడ్ చేసుకొని సేవలు పొందగలరని కోరారు. ఇందులో ఖిఖిరిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్, కన్స్యూమర్ గ్రీవెన్సెస్ , కంప్లైంట్ స్టేటస్, రి ఓపెన్ కంప్లైంట్, సెల్ఫ్ రీడింగ్, పే బిల్స్, బిల్ హిస్టరీ, ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ,కొత్త కనెక్షన్ తీసుకునేందుకు కావాల్సిన వివరాలు ఉంటాయన్నారు. లింక్ ఆధార్ మొబైల్, డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్, కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి, పేరు, లోడ్ మార్పు గురించి,పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్, టారిఫ్ డీటెయిల్స్, ఎనర్జీ సేవింగ్ టిప్స్, సేఫ్టీ టిప్స్, ఫీడ్ బ్యాక్, మై అకౌంట్, వినియోగదారుల బిల్లు సమాచారం, వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు, కాంటాక్ట్ ఆజ్ ఫీచర్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే వినియోగదారులకు సౌకర్యంగా ఉండే విధంగా డిజిటల్ సేవలు భాగంగా కొత్త విద్యుత్ సర్వీసుల మంజూరు మరింత సులభతరం చేశామని వినియోగదారునికి కొత్త సర్వీసుల మంజూరులో ఏమైనా చిన్న లోపాలు ఉంటె దరఖాస్తును తిరస్కరించకుండా మరొక అవకాశం వినియోగదారునికి కల్పిస్తున్నామని చెప్పారు. అట్టి దరఖాస్తు నమోదు చేసుకున్నప్పటి నుండి సర్వీసు రిలీజ్ వరకు ప్రతి దశలో ఎస్ యంఎస్ పంపిస్తున్నామని, అందుకు అనుగుణంగా వినియోగదారుడు ఆ ఎస్ యంఎస్ లో వచ్చిన సందేశం ప్రకారం సంబంధిత పత్రాలు జత చేయవలసి ఉంటుందని వివరించారు. వినియోగదారుడు తన అప్లికేషన్ స్థితిని తెలుసుకోవడానికి కొత్తగా ట్రాకింగ్ చేసే వెసులుబాటు కల్పించాం. దీని ద్వారా వినియోగదారుడు సులభంగా తన అప్లికేషన్ నంబర్ తో టీజీ ఎన్పీడీసీఎల్ వెబ్‌సైట్ నుండి లేదా టీజీ ఎన్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా వివిధ దశల్లో ఉన్న అప్లికేషన్ స్థితిని తెలుసుకోవడానికి ఈ ట్రాకింగ్ సిస్టమ్ ను రూపొందించడం జరిగిందని చెప్పారు. టీజీ ఎన్పీడీసీఎల్ వెబ్ సైట్ ద్వారా కన్స్యూమర్ గ్రీవెన్స్ పోర్టల్, కొత్త సర్వీస్ కనెక్షన్, సోలార్, హెచ్ టి లైన్ షిఫ్టింగ్, హెచ్ టి కన్స్యూమర్ పోర్టల్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ , ఆన్లైన్ ఎస్టిమేట్ డిమాండ్ నోటీసు చార్జెస్ తదితర సర్వీసులు అందిస్తున్నాని వివరించారు. విద్యుత్ వినియోగదారులు “వాట్సాప్ చాట్ బాట్“ ద్వారా కూడా తమ విద్యుత్ సంబంధిత సమస్యలను తెలపవచ్చని తెలిపారు. ఇందులో మొదటగా వినియోగదారులు తమ మొబైల్ నుండి వాట్సాప్ లో 7901628348 నంబర్ కు హాయ్ అని చాట్ చేయగానే హాయ్ టిజిఎన్పిడిసిఎల్ కాల్ సెంటర్ కు స్వాగతం అని వచ్చి అందులో రిజిస్టర్ కంప్లైంట్, ట్రాక్ కంప్లైంట్, చాట్ విత్ ఏజెంట్ అని వస్తుంది. ఎన్పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా వివిధ దశల్లో ఉన్న అప్లికేషన్ స్థితిని తెలుసుకోవడానికి ఈ ట్రాకింగ్ సిస్టమ్ ను రూపొందించడం జరిగిందని చెప్పారు. వినియోగదారునికి కరెంట్ బిల్లు సమాచారం, బిల్లు చెల్లింపు వివరాలు ఎస్ యంఎస్ ద్వారా పంపిస్తున్నామని చెప్పారు. 24 /7 వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## అన్ని ఏర్పాట్లు పూర్తి...

**- నేడు జరిగే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి**

**- డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్స్) కె.వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:





నవంబర్ 16 ఆదివారం రోజున కొత్తగూడెం ఏరియా లో జరిగే “మెగా జాబ్ మేళా“ ఏర్పాట్లును డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్స్) కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శనివారం పరిశీలించారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ ప్రక్కన ఉన్న కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో, కొత్తగూడెం ఏరియా సింగరేణి సహకారం తో ఏర్పాటు చేసిన “మెగా జాబ్ మేళా“ ఏర్పాట్లు ను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేసారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ తో పటు సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కే సాభీర్ పాషా మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్ ఇతర సంబంధిత కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ అధికారులు పాల్గొన్నారు.

## కూనంనేని నేతృత్వంలో నిరుద్యోగుల వర వేదిక

**- కొత్తగూడెం క్లబ్లో నేడే మెగా జాబ్ మేళా**

**- తరలివస్తున్న 65కి పైగా కంపెనీలు**

**- మూడు వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం**

**- ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న ఐదు వేల మంది**

**- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**కొత్తగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ సౌజన్యం, శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా ఆదివారం జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగుల వర వేదిక కానుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జాబ్ మైళాకు రిజిష్టేన్ ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కోసం క్యూర్ కోడ్ కూడా రూపొందించారు. ఈ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. తద్వారా నిరుద్యోగులు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్ సౌకర్యమే కాకుండా ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకునేందుకు కొత్తగూడెం క్లబ్ వద్ద వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు. అప్పటికప్పుడు తమ పేర్లను నమోదు చేసుకున్న వారు కూడా జాబ్మేళాలో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ జాబ్మేళాకు దిగ్గజ సాఫ్ట్వేర్, మోటార్ రంగ సంస్థలతో పాటు సుమారు 65కి పైగా కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తరలివస్తున్నాయి. ఒక్కొక్క అభ్యర్థి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు ప్రాంగణంలో పాస్ సౌకర్యం కల్పించారు. రిజిష్టేన్ చేసుకున్న ప్రతీ ఒక్కరికీ పాస్ ఇవ్వనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైనా వారికి అక్కడక్కడి జాయినింగ్ లెటర్లు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. కొత్తగూడెం లో నిర్వహించే జాబ్ మేళా నిరుద్యోకులకు వరంగా మారనుంది. సుమారు మూడు వేల మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ కూనంనేని సాంబశిరావు నేతృత్వంలో కార్యచరణ రూపొందించారు. ఇప్పటికే జాబ్ మేళా కోసం సుమారు 5 వేల మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఆదివారం నాటికి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాబ్మేళాకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరై ప్రారంభిస్తారు. జాబ్మేళాపై విస్తృత ప్రచారంలో భాగంగా ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నారు. మరో ప్రక్క సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. జాబ్మళా కోసం కొత్తగూడెం క్లబ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు సుమారు 60కి పైగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే వారి కోసం సదుపాయాలు కల్పించారు. హైదరాబాద్ వంటి మహానగరాలకు ఉద్యోగాల వేట కోసం వెళ్లి కంపెనీల చుట్టూ తిరిగి అలిసిపోయే పని లేకుండా కొత్తగూడెం కేంద్రంగా సింగరేణి సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జరిగే ఈ మెగాజాబ్ మేళా ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలేమ్ రాజ్ తో కలిసి జాబ్మెళా ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పుస్తక పఠనంతోనే విద్యార్థుల భవిష్యత్తు

**- గ్రంథాలయ కార్యదర్శి కి.కరణ కుమారి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 15 ప్రభాతవార్త:




జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన గ్రంథాలయంలో నిర్వహించబడినది. ఈ గ్రంథాలయ పుస్తక ప్రదర్శనలో గ్రంథాలయ కార్యదర్శి కి.కరణకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ పాఠశాల నుంచి సుమారు నాలుగు వందలు పైగా విద్యార్థిని విద్యార్థులు పుస్తక ప్రదర్శనకి వచ్చి ఉన్నారు వారు పుస్తకములను పరిశీలించారు. ఈ సందర్భంగాకే కరుణ కుమారి మాట్లాడుతూ... పుస్తక పఠనంతోనే విద్యార్థుల భవిష్యత్తు ఉందని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని కథ పుస్తకాలు, ప్రముఖుల జీవిత చరిత్రను విద్యార్థినే విద్యార్థులకు జ్ఞానం పెంపొందించే పుస్తకాలు ఎన్నో ఉన్నాయని వారి ఖాళీ సమయంలో గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి వందలాది విద్యార్థులు వచ్చి పుస్తక ప్రదర్శనను వీక్షించారు తదనంతరం కార్యదర్శి గారి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయము మొదలుకొని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీసి పుస్తక ప్రాధాన్యతను చాటి చెప్పారు గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో గ్రంథాలయాలు నేటి దేవాలయాలు అనే నినాదాలు ఇచ్చుతూ ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామచంద్ర కళాశాల ప్రిన్సిపాల్ పద్మా, గ్రంథపాలకురాలు జి మణిమృదుల, మధుబాబు, రుక్మిణి గ్రంథాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

**- బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 15:


రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో పార్టీ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యూహాత్మకంగా పనిచేయాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు పార్టీ కోసం శ్రమించాలని కోరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు ధారావత్ బాలకిషన్, ప్రధాన కార్యదర్శి రామారావు, యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ చరణ్, కార్యదర్శి బాబూలాల్ పలువురు నాయకులు పాల్గొన్నారు.




## నవ మహిళా సాధికార కేంద్రంలో సహకార ఉత్సవాలు

**పాల్వంచ టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త:**

నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రంలో "72వ" అఖిలభారత సహకార ఉత్సవాలు, నవ మహిళా పొదుపు, పరస్పర సహకార సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా లెక్చరర్, కె సి టి సి, వరంగల్ పి. రాజయ్య, ఎస్ బి ఐ, సీల్ బ్రాంచ్ మేనేజర్ భావ్ సింగ్, కో ఆపరేటివ్ సొసైటీ ఆడిటర్ వరుణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సహకార జెండాను ఎగురవేసి సహకార ఉద్యమ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా నవ మహిళా త్రిఫ్ట్ అధ్యక్షురాలు టి.అరుణ మాట్లాడుతూ... ఈ సహకార సంఘం జనవరి 2018 న ఏర్పాటు చేశామని, ఇంతవరకు ఈ సొసైటీ సుమారు ఒక కోటి కి పైగా తాటి ఆకుల బుట్టలు మరియు వివిధ రకాల దుస్తులు కుట్టడం ద్వారా ఆర్డర్లు సేకరించామని,ఖి200 ఖిమంది సభ్యులకు 50 శాతం సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేశామని తెలిపారు అంతేకాకుండా తాటి ఆకుల బుట్టలు అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ ,శ్రీలంక దేశాలకు ఎగుమతులు చేశామని తెలిపారు. అతిథుల చేతుల మీదుగా బ్యూటీషియన్, టైలరింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ కోర్స్ లకు యోగ్యత పత్రాలు మరియు రూ. 77,759 చెక్కులను పంపిణీ చేయడం



జరిగింది.. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి "నవ లిమిటెడ్" మరియు" నవ మహిళా పొదుపు మరియు పరస్పర సహకార సంఘం" చేస్తున్న కృషిని కొనియాడారు. అంతేకాకుండా మార్కెట్ అవసరాలను గుర్తించి అలాంటి కార్యక్రమాలను చేపట్టాలని ,ఇంత తక్కువ సమయంలో ఈ నవయుగ మహిళ పొదుపు పరస్పర సహకార సంఘం ఇంత ఆదాయాన్ని సమకూర్చడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సి .ఎస్. ఆర్ ,ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ... ఈ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 4,000 మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని, అలాగే 75 శాతం మంది మహిళలు సొంతంగా ఇంటిలో టైలరింగ్ ,బ్యూటీషియన్ పనులు చేసుకుంటున్నారని మరి కొంతమంది సొంత వ్యాపారాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.జి ఎమ్.ఫైనాన్స్ ఎన్ సత్యనారాయణ,అమ్ముద, స్వరూప, కవిత, అరుణ, రాజేశ్వరరావు, వెంకన్న, రాజేష్ మరియు మహిళలు పాల్గొన్నారు.




## వైభవంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

**- పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా కార్తీకమాసోత్సవం**

**పాల్వంచ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:**



శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో కార్తీకమాసం బహుళ ఏకాదశి సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి పంచామృతములతో అభిషేకములు, లక్ష బిల్వార్చన అనంతరం హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆకాశదీపం నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ఆవరణ సామూహిక శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివ్రతం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు రూ.250 రుసుము చెల్లించి వ్రతంలో పాల్గొని శ్రీ స్వామివారి వ్రతం ఆచరించి తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమములలో దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, అడుసుమిల్లి సాయిబాబా, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ బాలాజీ స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణ

**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:** అన్నపురెడ్డిపల్లిలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం కళ్యాణ మహోత్సవం వైభవంగా శనివారం జరిగింది.ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ ఆధ్వర్యంలో దేవస్థానం సిబ్బంది,అర్చకులు కళ్యాణ మహోత్సవాన్ని సమర్పణభావంతో నిర్వహించారు.కళ్యాణోత్సవం అనంతరం స్వామి మాలధారణ ఘనంగా జరిగింది. మద్రిగూడెం గ్రామ వాస్తవ్యులు మిరియాల శ్రీనివాసరావు,వెంకటరమణ దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు



చేశారు.స్వామివారి ఆశీర్వాదాల కోసం భక్తులు హాజరై భక్తినిరతులయ్యారు.

## ప్రత్యేక తీవ్ర సవరణపై సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

**కొత్తగూడెం, నవంబర్ 15 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణలోని అన్ని ఇఆర్ఓలు, ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిసిజన్) కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షి ంచారు. ఓటర్ జాబితా నవీకరణ, క్లెయిమ్‌లు–అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు నివేదికలు సమర్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందే అని ఆయన సూచించారు. ఎస్ఐఆర్ కు సంబంధించిన




పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరం నుండి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఎలక్షన్ ట్రెయినర్ సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపురంలో "యువ స్వచ్ఛందం"

**- రూ.50 వేలు సొంత ఖర్చులతో అంతర్గత రోడ్ల అభివృద్ధి**

**- యువనేత జగన్ ప్రజాసేవకు అభినందన**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 15:**





మండల పరిధి గుండ్లరేవు గ్రామపంచాయతీలో అటవీ ప్రాంత సరిహద్దులో ఉన్న గిరిజన గ్రామం రాంపురం తండా. ఈ గ్రామం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకపోవటంతో అంతర్గత రహదారులు కూడా అస్తవ్యస్తంగా మారాయి. గ్రామం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అంతర్గత రహదారులకు కనీసం గ్రావెల్ కూడా పోయలేదు. వర్షాకాలం వచ్చిందంటే చాలు అంతర్గత రహదారులు మొత్తం బురదమయంగా మారుతాయి. గ్రామ ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు రోడ్డ పైకి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతుంటారు. గ్రామంలో రోడ్లు అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు అధికారులకు పలుసార్లు విజ్ఞప్తి చేశారు. అయినా ఇప్పటివరకు స్పందించకపోవడంతో గ్రామంలో రోడ్డు సమస్య వారిని ఇబ్బంది పెడుతుంది. రాంపురం తండా ప్రజల రోడ్డు సమస్యను గుండ్లరేవు గ్రామానికి చెందిన విద్యావంతుడు, యువ నాయకుడు బానోతు జగన్ గుర్తించాడు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న ఆ యువనేత సమస్య పరిష్కారానికి ఏదో ఒకటి చేయాలని ఆలోచన చేశాడు. గడచిన వర్షాకాలంలో అంతర్గత రోడ్డు బురదమయం కావడంతో వారు పడిన బాధను ఆయన కళ్ళారా చూశాడు. ఇందుకు స్పందించి ఆయన స్వచ్ఛందంగా గ్రామంలోని రోడ్లకు మట్టితోలాలని నిర్ణయించుకున్నాడు. తన సొంత ఖర్చులతో సుమారు 50వేల రూపాయల వ్యయంతో టిప్పర్లతో సరిహద్దు ఏన్కూరు మండలం నుంచి గత రెండు రోజుల క్రితం రోడ్లకు గ్రావెల్ తోలించాడు. అంతర్గత రహదారులకు టిప్పర్లతో గ్రావెల్ తోలడంతో పాటు డోజర్లతో చదును చేయించడంతో గ్రామానికి అభివృద్ధితోపాటు కొత్త అందాన్ని కూడా తెచ్చింది. రాజకీయం అంటేనే ప్రజాసేవ అని, ఊరి అభివృద్ధితోపాటు ప్రజల సమస్య పరిష్కారానికి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న నేత ఆలోచన చేయడం పట్ల యువనేత జగన్ ను గ్రామస్తులు పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలిసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పీటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్, సామా వెంకటరెడ్డి, డిష్ నాగేశ్వరరావు, అజ్మీర జగదీష్, బావ్ సింగ్, చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో నిర్వహించిన అన్నాభిషేక కార్యక్రమం

**అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 15,ప్రభాతవార్త:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో విశేషంగా అన్నాభిషేక కార్యక్రమం శనివారం నిర్వహించారు.అర్చకుల విశిష్ట పూజా కార్యక్రమాల్లో భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తుల తిలకకాంతమయంతో కార్యక్రమం వైభవంగా సాగింది. అనంతరం స్వామివారి మహా ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు,ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ ,పాలకమండలి సభ్యులు,అన్నపురెడ్డిపల్లి తదితరులు ఉన్నారు.

## రమేష్‌కి సిపిఐ ఘన నివాళి

### నివాళులర్పించిన భాగం, జమ్ము



**బోనకల్, ప్రభాతవార్త:** మండలంలోని రాయణ్నపేట గ్రామానికి చెందినసిపిఐ సీనియర్ నాయకులు బొమ్మినేని హనుమంతరావు తనయులు, సిపిఐ సానుభూతి పరుడు, బొమ్మినేని రమేష్(44) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. శనివారం ఆయన మృతదేహానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి లు పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమేష్ స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసేవాడనీ కొనియాడారు. ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే వాడని అన్నారు . మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, సమితి సభ్యులు బత్తినేని నీరజ, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాగప్రసాదరావు, కిలారి సురేష్, కాంగ్రెస్ మండల నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు, చావా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు జంగా రవి కుమార్, వల్లెబోయిన కొండలరావు, టీడీపీ బరకయ్య, తూము పుల్లయ్య, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్ర రావు, సీనియర్ నాయకులు వల్లెబోయిన జానయ్య, వల్లెబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, మరీదు వెంకటేశ్వర్లు, మరీదు ఈశ్వరమ్మ, ఏదుళ్ల సత్యం, హన్మంతరావు తదితరులున్నారు.

## ఘనంగా మంద బాబురావు 23వ వర్ధంతి



**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సిపిఎం మాజీ జడ్పిటిసి సభ్యులు మంద బాబురావు 23వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు ఆయన స్థూపం వద్ద శనివారం బాబురావు కుటుంబ సభ్యులు స్థానిక సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2001 లో జరిగిన జడ్పిటిసి ఎన్నికలలో మంద బాబురావు సిపిఎం పార్టీ నుంచి ఘన విజయం సాధించారు. అనేక ప్రజా పోరాటాలలో మంద బాబురావు పాల్గొన్నారు.15/11/2003 లో గుండెపోటుతో మంద బాబురావు మరణించి 23 సంవత్సరాలు అయినాసందర్భంగా ఆయన స్వస్మరణ సభను జరుపుకున్నారు . 23వ వర్ధంతి సందర్భంగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు చెన్నా లక్ష్మాద్రి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కెవిపిఎస్ మండల నాయకులు ఏసుపోగు బాబు, బోనకల్ గ్రామ శాఖ సభ్యులు భూక్య జాలు, నారపోగు జాన్ సైమన్, గద్దె రామారావు, గంగుల శివ, గడ్డికొప్పుల పుల్లయ్య, బొబ్బిళ్ళపాటి రాజు, రిటైర్డ్ ఉద్యోగి ఎస్ కె సిలార్, చొప్పకట్లపాలెం శాఖ కార్యదర్శి చలమల అజయ్ కుమార్, సీనియర్ నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, చిరునోముల పార్టీ సీనియర్ నాయకులు చేపూరి వెంకటేశ్వర్లు, దివ్యదయ వృద్ధాశ్రమం నిర్వాహకులు కోపూరి ఇజ్రాయిల్, పల్లెకంటి గోపి, పల్లె కంటి నాగరాజు, మంద బాబురావు సతీమణి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు మంద కళావతి మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిమెంట్ లేకుండా మొక్కజొన్న వేసుకోవద్దు..

### - జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

నవంబర్ 15 ప్రభాతవార్త ఎర్రుపాలెం:





యాసంగిసీజన్ కి గాను విత్తన మొక్కజొన్న పంట వేసి రైతులకి సీడ్స్ ఏజెంట్స్ దగ్గర తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య రైతులకు వివరించారు. శనివారం మండల కేంద్రంలోనీ మొక్కజొన్న కల్లాల దగ్గరికి వెళ్లి పరిశీలించి రైతులకు కొన్ని సూచనలు చేశారు. ఏజెంట్ తప్పకుండా లోకల్ వార బయటవారా ఎక్కడ ఉంటారో తెలుసుకోవాలని, లోకల్ వారైతే వారి ఇంటి అడ్రస్ సులభంగా తెలుస్తుందని తెలిపారు. విత్తనాలు వేసేటప్పుడు మీ కంపెనీ సిబ్బంది దగ్గరుండి విత్తనాలను వేయించాలని వారానికి ఒకసారి రైతు పొలం దగ్గరకు వెళ్లి సలహాలు సూచనలు ఇవ్వాలని అదేవిధంగా పొలంలో ఏమైనా సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి అంటే రైతుకి వెంటనే వివరించాలని చెప్పారు, విత్తన మొక్కజొన్న వేసే రైతులు తప్పకుండా ముడు జింకు ఎకరాకు 20 కేజీలు వేసుకోమని చెప్పాలన్నారు. విత్తన మొక్కజొన్నకు ఎక్కువ ఎరువులు వేస్తారు.జింకు లోపం ఉంటే వేసిన ఎరువులు సగం వృధా అవుతాయి కనుక మన పిఏసిఎస్ సొసైటీలో జింకు అందుబాటులో ఉంటుంది కనుక సద్వినియోగం చేసుకోవాలన్నారు. డి టా కాలింగ్ సమయానికి వేయించాలని లేకపోతే దిగుబడి సగానికి సగం తగ్గి రైతులు నష్టపోతారన్నారు. రైతులకు ఇచ్చే కలుపు మందులు,పురుగు మందులు తప్పకుండా లోకల్ ఉన్న పురుగుమందుల షాపులు వద్ద మాత్రమే తీసుకోవాలని లేదా మీరే పురుగు మందుల లైసెన్స్ తీసుకొని రైతులకు ఇవ్వవచ్చున్నారు.రైతు నుండి మీరు అగ్రిమెంట్ ఎలా తీసుకుంటున్నారో అలాగే రైతుకు కూడా తప్పకుండా అగ్రిమెంట్ ఇవ్వాలని చెప్పారు. వ్యవసాయ పట్టభద్రులను నియమించుకొని రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రైతులు పంట కోత తరువాత ఎంత దిగుబడి వచ్చినది అన్న రసీదు ఇచ్చిన 10 రోజులలోపు రైతు ఖాతాలోకి డబ్బులు జమ చేయాలన్నారు. ఏజెంట్స్ రైతుకు నష్టం జరిగే పని ఏమి చేసినా చట్టపరంగా వారి మీద చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పైన చెప్పిన విధంగా ఎవరు ఏజెంట్స్ చేస్తారో వారి విత్తనాలు వేసుకోవాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సాయి శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

మధిర నవంబర్ 15 ప్రభాతవార్త :



రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎవరి ఆనందరావు శనివారం పంపిణీ చేశారు. మధిరలోని ఎంపీ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులు నక్కులూరి స్వప్న 19500, వి వెంకటేశ్వర్లు17500 లకు చెక్కులను అందజేశారు. బడుగు బలహీన వర్గాలకి వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కర్లపూడి అప్పారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ బాధ్యుడు దోర్నాల వెంకట రవి, నాయకులు ఆవల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఆన్లైన్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### - లోక్ అదాలత్‌లో 1211 కేసులు పరిష్కారం
### - రాజీమార్గంతో స్నేహపూర్వక వాతావరణం
### - న్యాయమూర్తి దీప్తి వేములు

మధిర నవంబర్ 15 ప్రభాతవార్త :



ప్రస్తుతం ప్రజల అమాయకత్వంతో కొనసాగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని జడ్జి దీప్తి వేముల అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగామధిర కోర్టు పరిధిలో శనివారం నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం విశేష స్పందన పొందింది. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో వేగంగా విస్తరిస్తున్న సైబర్ నేరాల ప్రమాదాలను గుర్తు చేస్తూ, ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్, డేటా చోరీ, ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు డిజిటల్ భద్రతకు సంబంధించిన మౌలిక జ్ఞానాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు.అలాగే, అనుమానాస్పద లింకులు, తెలియని ఫోన్ నంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్, ఓటిపి- ఆధారిత మోసాలు, యూపీఐ/బ్యాంకింగ్ ఫ్రాడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితులలోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఏదైనా సైబర్ నేరం ఎదురైన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, ఆలస్యం చేస్తే నష్టాన్ని తిరిగి పొందటం కష్టమవుతుందని వివరిస్తూ ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించారు. అలాగే రాజీమార్గం ద్వారా క్షణికావేశంలో చోటుచేసుకున్న సంఘటనలను సామరస్యంగా పరిష్కరించుకోవడం ద్వారా స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కలిగి ఉండవచ్చునని జడ్జి సూచించారు. రాజీయోగ్యమైన కేసులను కక్షి దారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆమె కోరారుఅనంతరం జరిగిన లోక్ అదాలత్ లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 494 కేసులు పరిష్కారం కాగా రూ.95500లు జరిమానాలు విధించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో 208 కేసులు పరిష్కారం కాగా రూ. 1,08,200లు జరిమానా విధించారు. ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కోర్టులో 509 సాధారణ కేసులు పరిష్కారం అయ్యాయి. మూడు కోర్టులను న్యాయమూర్తి దీప్తి వేముల పర్యవేక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జన్ను భద్రయ్య,న్యాయవాదులు బోజెడ్ల పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వర రావు, దిరిశాలజగన్ మోహన్ రావు, కె. రమేష్, విజయ్, జింకలరమేష్,సతీష్, రమేష్, వి. మాధురి తేజ పాల్గొనడం జరిగింది.

## శతాధిక వృద్ధురాలి అమరనేని వరలక్ష్మి మృతి



**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో 40 సంవత్సరాల పాటు పాత పోలీస్ స్టేషన్ సెంటర్ లో హోటల్ ఏర్పాటు చేసి సేవలందించిన అమరనేని వరలక్షి మ్మ ఈరోజు మృతి చెందారు ఆమె వయస్సు104 సంవత్సరాలు ప్రధానంగా పోలీస్ సిబ్బందికి నాటి బస్టాండ్ రైల్వే స్టేషన్ ఉన్న ప్రాంతంలో సుచికరమైన శుభ్రమైన భోజనం అందించేవారు అని పేరుంది వరలక్షి మ్మ వ్రత కి పోలీసులు రాజకీయ నాయకులు విలేకరులు నివాళులర్పించారు గతంలోనే పెద్ద కుమారుడు మృతి చెందడంతో చిన్న కుమారుడు ఆమె మృతదేహాన్ని అంత్యక్రియల కోసం గొల్లపూడి తరలించారు.


# నేలరాలిన అరుదైన రెవెన్యూ తార

- రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ తహసిల్దార్ సీతారామారావు మృతి
- రిటైర్డ్ అయిన విధుల పట్ల అంకితభావం... ఆయన సొంతం
- మృతి చెందే వరకు విశ్రమించని నైజం
- ప్రశంసల వైపే ఆయన పయనం
- ప్రలోభాలకు లొంగని పట్టుదల ఆయన సొంతం
- ఎంతోమందికి మెలకువలు నేర్పిన వైనం
- సీతారామారావు హఠాన్మరణంతో కన్నీటి పర్యంతమైన రెవెన్యూ యంత్రాంగం
- ప్రమాద ప్రదేశంకు సీతారామారావు చౌరస్తాగా నామకరణం చేయాలని విన్నపం



ఖమ్మం ప్రతినిధి / ప్రభాతవార్త :

రెవెన్యూ శాఖలోని ఒక అరుదైన రెవెన్యూ తార నేలరాలింది...! ఆయన చేసిన సేవలకు గాను వయసును పరిగణలోకి తీసుకొని ఆ శాఖ రిటైర్మెంట్ ఇచ్చినా సరే.... విధులపై ఆయనకు ఉన్న మక్కువ రిటైర్మెంట్ ను సైతం పక్కకు నెట్టింది....! వయసు ఆయన ముందు చిన్నబోయి ఒక సంఖ్య గానే మిగిలింది....! అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ రెవెన్యూ శాఖలోని విధి విధానాలను క్లుప్తంగా వివరిస్తూ ఎంతోమంది జూనియర్ అసిస్టెంట్లకు మెలకువలు నేర్పించిన ఘనుడు రిటైర్డ్ తహసిల్దార్ ఏ.సీతారామారావు. అటువంటి వ్యక్తి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో హఠాత్మరణం చెందారనే వార్త రెవెన్యూ శాఖ యంత్రాంగాన్ని కుదిపేసింది....!



సీతారామారావు ఫైల్ ఫోటో

తహసిల్దార్ ఏ. సీ తా రా మా రా వు అనగానే మొదటగా గుర్తొచ్చేది ఆయన విధులు నిర్వర్తించిన భద్రాచలం, దుమ్ముగూడెం మండలాలు. ఈ ప్రదేశాల్లో తహసిల్దార్ గా విధులు నిర్వహించే సమయంలో గోదావరి వరదల ఉపద్రవాన్ని ఎదుర్కోవాలంటే కత్తి మీద సాము చేసినట్టే. అటువంటి ఉపద్రవాలను సైతం ఎంతో సమయస్ఫూర్తితో, చాకచక్యంగా ఎదుర్కొనేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తుంటారని నాటి ఉన్నతాధికారుల మన్ననలను అనేకసార్లు పొందారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతమైన ఈ మండలాల్లో గిరిజన చట్టాల అమలు విషయంలో, కోర్టు కేసులు సైతం ఈయన సూచనల మేరకే ముందుకు సాగేవంటే అతిశయోక్తి కలుగక మానదు. ఎంతటి కుటుంబానికి సంబంధించిన ఇబ్బంది ఉన్నా... మరో వ్యక్తిగత అవసరము ఉన్నా సరే... ఒక్కసారి అయినా ఆఫీసులో ఒక రౌండ్ వెయ్యనిదే ఆయనకు పూట గడవదని... అంతటి పని రాక్షసుడిగా పేరు పొందాడు. కొందరు రాజకీయ ప్రోద్భలం ఉన్నవారు వారి వ్యక్తిగత కారణాలకు రెవెన్యూ పరంగా సహకరించాలని అనేక ఒత్తిళ్లకు గురిచేసిన నెరవని వీరుడుగా ఆయన ఎంతో కీర్తి పొందాడు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానాన్ని నిర్మించిన నాటి తహసిల్దార్ కంచర్ల గోపన్న ( భక్త రామదాసు) జన్మస్థలమైన నేలకొండపల్లిలోనే ఏ సీతారామారావు కూడా జన్మించారు. భక్త రామదాసు మాదిరిగానే భద్రాద్రి రామయ్య చెంతన తహసిల్దార్ గా విధులు నిర్వర్తించి ఆనాదిగా వస్తున్న శ్రీ స్వామి వారి రాపత్తు ఉత్సవం అనేకసార్లు ఈయన చేతుల మీదుగా జరిగాయి. అదేవిధంగా ఇక్కడ జరిగే బృహత్ వేడుకలైన శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి ( ముక్కోటి) ఉత్సవాలను సైతం విజయవంతం చేయడంలో తన మార్క్ చూపించారు.

వయస్సు రీత్యా ఆయన ఉద్యోగ కాల పరిమితి ముగయగా రిటైర్మెంట్ పొందారు. అయినా కానీ తాను రెవెన్యూ శాఖలో సేవలు అందిస్తూ ఉండేవారు. తోటి ఉద్యోగులు అదేంటి సార్... ఇప్పటివరకు సేవలందించారు.... ఈ పిల్లలు కూడా బాగా చదివి సెటిల్ అయ్యారు.... ఇక మీరు విశ్రాంతి తీసుకోవచ్చు కదా అని అడిగేవారికి.... చిరునవ్వుతో వయసు ఒక సంఖ్య మాత్రమే అని అని బదులు ఇచ్చేవారట. ఫైల్స్ విషయంలో ఎవరికి ఏ సందేహం వచ్చినా వాటిని నివృత్తి చేసి తన అనుభవ సలహా సూచనలు అందించేవారు. రెవెన్యూ విషయాల్లో మంచి పట్టు ఉన్న సీతారామారావును ఆ శాఖలోని ఏ అధికారి అయిన త్వరగా పరిచయం చేసుకొని అలా దగ్గర అయిపోయేవారు. ఆనాటి ఐఏఎస్ లు ఎందరికో ఇప్పటికీ సీతారామారావు అంటే ఎంతో అభిమానం.

ఎప్పుడు ఉత్సాహంగా, ఆప్యాయంగా పలకరిస్తూ తిరుగుతున్న వ్యక్తి ఇక కనిపించడమే వార్త రెవెన్యూ యంత్రాంగాన్ని తీవ్ర శోకసంద్రంలోకి నెట్టి వేసింది. సీతారామారావుకు జరిగిన రోడ్డు ప్రమాద చౌరస్తాకు సీతారామారావు కలెక్టరేట్ చౌరస్తాని నామకరణం చేయాలని, ఆ ప్రదేశంలో మరే దురదృష్ట ఘటన చోటు చేసుకోకుండా స్పీడ్ బ్రేకర్లు వేయించాలని జిల్లా కలెక్టర్ ను పలువురు రెవెన్యూ ఉద్యోగులు, సీతారామారావు సన్నిహితులు కోరుతున్నారు.

కాగా సీతారామారావు పార్థివదేహాన్ని ఖమ్మంలోని తన నివాసంలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల సందర్శనార్థం ఉంచారు. అమెరికాలో గల తన కూతురు రాగానే అంత్య క్రియలు ప్రారంభమవుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## - ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ శాఖ దిగ్భ్రాంతి

రిటైర్డ్ తహసిల్దార్ ఏ. సీతారామారావు మరణ వార్త విన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రెవెన్యూ శాఖ కార్యాలయాల్లోని సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మౌనం పాటించారు. ఆయనతో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. రెవెన్యూ శాఖ ఒక పెద్ద దిక్కును కోల్పోయింది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన అధిక శాతం సేవలందించిన భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... భద్రాచలం తహసిల్దార్ గా, సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓగా విధులు నిర్వర్తించి 2011లో ఇక్కడే పదవి విరమణ పొందారని, ఎందరెందరో సబ్ కలెక్టర్లకు, కలెక్టర్ కు తలలో నాలుకలా నిలిచారని, నిత్య విద్యార్థిగా, విజ్ఞానాన్ని పంచే గురువుగా, మార్గదర్శకుడిగా, రిటైర్డ్ అయినప్పటికీ ఎటువంటి షరతులు లేని, ప్రతిఫలం ఆశించని సేవ చేశారని, రెవెన్యూ శాఖలో క్రమశిక్షణకు, అంకిత భావానికి చిహ్నంగా నిలిచారని, అటువంటి వ్యక్తి సేవలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు.



భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సంతాపం పాటిస్తున్న దృశ్యం

## పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- లకారం ట్యాంక్ బండ్‌లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం నవంబర్ 15, ప్రభాతవార్త :



పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. గోల్లపాడు ఛానల్, లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని, రోడ్ల విస్తరణతో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వ్యాపారాలు బాగుపడతాయని అన్నారు. లకారం చెరువు బాగు చేస్తే ఖమ్మం నగర ప్రజలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఒక వేదిక దొరికిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురంకు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. లకారం ట్యాంక్ బండ్ లో మంత్రి చేతుల మీదుగా చేప పిల్లలు విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మత్సకారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేస్తుందని అన్నారు. లకారం లో 82500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరుల్లో 224 మత్స్యకార సహకార సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని తెలిపారు. చెరువులో విడుదల చేసే చేప పిల్లలకు సరైన సమయంలో ఫీడ్ అందే విధంగా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఖమ్మం నియోజక వర్గం పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల విడుదల కార్యక్రమం ద్వారా మార్కెట్లో చేపల లభ్యత పెరుగుతుందని, ప్రజలకు మంచి ప్రోటీన్ ఫుడ్ అందుతుందని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ మత్స్యకార సహకార సంఘాలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల్లో మృతిచెందిన మత్స్య కార్మికులు కొత్తగూడెం, ధాంసలాపురం కు చెందిన కనకయ్య, రఘునాధపాలెం కు చెందిన మంగయ్య కుటుంబాలకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్ క్రింద రూ. 5 లక్షల చొప్పున భీమా చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డా. పి. శ్రీజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, స్థానిక కార్పొరేటర్ కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇరిగేషన్ ఇఇ అనన్య, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీతారామరాజు భౌతికకాయాన్ని సందర్శించిన కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం వైద్య విభాగం,నవంబర్15(ప్రభాతవార్త):** జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం జిల్లా ప్రధాన ఆసుపత్రి లోని మార్చురీకి వెళ్ళి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విశ్రాంత తహసీల్దార్ ఆదిరాజు సీతారామారావు భౌతికకాయాన్ని సందర్శించారు. దివంగత విశ్రాంత తహసీల్దార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.



# ఖమ్మం టౌన్ వార్త



# గాంధీ గ్లోబల్ వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన త్రివేణి విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 15, ప్రభాతవార్త:** భారతదేశాన్ని జాగృతం చేసిన వందేమాతరం - జాతీయ ఐక్యత" అనే అంశ పైన యువజన కాంగ్రెస్ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ తెలంగాణ వారు నెహ్రూ జయంతి వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో త్రివేణి విద్యార్థులు సత్తా చాటారు. పదోతరగతి చెందిన నిహారిక, హరిచందన, 9వ తరగతి చెందిన బేబీ శ్రీ, పూజ శ్రీ, ఎనిమిదో తరగతి చెందిన హరిచరణ్, స్పందన విజేతలకు నిర్వహకుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై




వెంకటేశ్వర రావు , సి ఆర్ ఓ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం నవంబర్ 15, ప్రభాతవార్త:** ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా డెయిరీ రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక, నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మహిళా డెయిరీ మెరుగ్గా నిర్వహించేందుకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్ లుగా ఎంబీఏ అభ్యర్థులను ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించేందుకు వీలుగా అడ్మిన్ బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. భవిష్యత్తులో 5 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 10 వేల పశువులు పంపిణీ చేసే నేపథ్యంలో దానికి అనుగుణంగా పాల కొనుగోలు, విక్రయం వంటి పనులను పర్యవేక్షించేందుకు కట్టుదిట్టమైన మేనేజ్మెంట్ సిద్ధం చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపిడిఓలు జాగ్రత్తలు పాటించాలని, మనం సబ్సిడీ క్రింద అందించే పశువుల యూనిట్లు, ఇతర పరికరాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకునేందుకు, దుర్వినియోగంకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ఒత్తిడిలు పట్టించుకోవద్దని, నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రస్తుతం పశువుల యూనిట్ల పంపిణీ ప్రతి మండల పరిధిలో 50 మంది లబ్ధిదారుల చొప్పున ముందుగా ఎంపిక చేయాలని, పాల వ్యాపారంలో అనుభవం ఉన్న వారిని ఎంపిక చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని కలెక్టర్ తెలిపారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో అందించే వాహనాలు, సోలార్ షెడ్స్ పశువుల యూనిట్ లబ్దిదారుల సంఖ్య సమానంగా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు శిక్షణ కార్యక్రమం సైతం క్లస్టర్ వారీగా నిర్వహించాలని అన్నారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను



కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కోసం పశువుల షెడ్డు నిర్మించేలా చూడాలని, పశువుల షెడ్డు మీద సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలని, దీనికి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం అనుసంధానం చేయాలని, దీనిపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించిన డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పని సరిగా బీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని అన్నారు. పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసే లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించు కుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ , డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, మధిర నియోజకవర్గం ఎంపీడీఓలు, ఏపీఎంలు, డీపీఎంలు, డెయిరీ ఏపీఓ., అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

**- టీజిఈ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు**

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 15 ప్రభాతవార్త:** గ్రంథాలయాల ఆధునిక దేవాలయాలని పుస్తక పఠనంతో జ్ఞానభివృద్ధి సాధ్యమని తెలంగాణ ఉద్యోగుల సంఘం జేఏసీ ఏలూరు శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండగారాలని నిరుద్యోగులు ఎంతోమంది గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగాలు సాధించారని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు





గుంటుపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కమిటీ కార్యదర్శి జైపాల్ జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ ఉద్యోగులు జె భాస్కరరావు లలిత కుమారి సిహెచ్ శ్రీనివాస్ భూక్యా బాబు కే రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండలం సస్యశ్యామలం అవ్వాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**- పంటలకు బుగ్గవాగుతో సాగునీరు**

**- ఇతర పంటల కంటే రైతులకు పామాయిల్ పంటతో ఆదాయం ఎక్కువ**

**- మంచుకొండలో రైతుబజార్‌ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం, నవంబర్ 15(ప్రభాతవార్త):** ఇతర పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని, ఆయిల్ పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల పర్యటించారు. మంచుకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతుబజార్ కూరాగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. రైతుబజార్ లో మహిళా రైతులతో మంత్రి ముచ్చటిస్తూ తాజా ఆకుకూరలు, వివిధ రకాల కూరగాయలను నాణ్యమైనవి అమ్ముకోవాలని, మీరు పండించిన వాటిని నేరుగా సరసమైన ధరకే విక్రయించాలని, కొనేవారికి, మీకు నష్టం రాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మళ్లీ మంత్రిగా అవకాశం కల్పించిన ప్రజలకు మంచి పనులు చేయడమే తన బాధ్యత అని అన్నారు. ఉమ్మడి జిల్లాలలో అన్ని మండలాల్లో పంటలకు సాగునీరు అవకాశాలు కల్పించానని, ఇక రఘునాథపాలెం మండలం కు రాబోయే రోజులో 100 కోట్ల నిధులు తెచ్చి ప్రజల సహకారంతో పంటలతో పచ్చబడే మండలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గోదావరి నీళ్ల సీతారామ ద్వారా, బుగ్గవాగు తో రైతుల పంటలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. అయిల్ పామ్ పంట సాగుతో రైతులకు తక్కువ పెట్టుబడి, దీర్ఘకాలం లాభాలు ఉంటాయని అన్నారు. మొక్కలు డ్రిప్ సబ్సిడి సాయం నుండి పంట ఎక్కువ లాభంతో కొనేవరకు నేను భరోసా ఉంటానని తెలిపారు. పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇతర పంటల కంటే పామాయిల్ కు ఆదాయం ఎక్కువని ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, ఎలకలు, చీడపీడల వల్ల ఇబ్బందులు రావని, కోతులు, అడవి పందుల భయం ఉండదని, మందులు, సాగు ఖర్చు తక్కువని తెలిపారు. 3 సంవత్సరాల క్రితం పంట వేసిన రైతులకు నేడు పంట దిగుబడి ప్రారంభమైందని, దీనిని పరిశీలించి ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట వైపు దృష్టి సారించాలని అన్నారు. మంత్రి అంతకుముందు మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అసుపత్రి సందర్శకుల విశ్రాంతి మందిరంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## జన గణన ప్రక్రియను సమర్థంగా నిర్వహిస్తున్నాం: తహసిల్దార్ గోపాలకృష్ణ

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 15:

సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీటెస్ట్(ముందస్తు పరిశీలన సర్వే) జన గణనను సమర్థంగా నిర్వహిస్తున్నామని మండల తహసిల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని ఇ బయ్యారం,పినపాక,తోగ్గూడెం గ్రామాలలో నిర్వహిస్తున్న జనగన ప్రక్రియను అయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027లో నిర్వహించే జన గణన కోసం ముందస్తు సర్వే నిర్వహించేందుకు దేశ వ్యాప్తంగా నాలుగు చార్జెస్ మండలాలను ఎంపిక చేయగా,పినపాక మండలం ఒకటన్నారు.ముందస్తు సర్వే పూర్తిగా డిజిటలైజేషన్ తో జరుగుతుందన్నారు. గతంలో జన గణన మ్యాప్‌లతో జరిగేదన్నారు. ప్రస్తుతం డిజిటల్ లేఅవుట్, హెచ్ఎల్‌వో యాప్ తో చేస్తున్నట్టు తెలిపారు.సర్వే కోసం ఈ ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ పూర్తి చేశమని అయన తెలిపారు. శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు నవంబర్ 15 నుంచి 30 వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి జియో ట్యాగింగ్ చేస్తున్నారని తెలిపారు.జియో ట్యాగింగ్ చేసిన ఇంట్లోని వసతుల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు,వచ్చే ఏడాది జనవరి,ఏప్రిల్ మధ్య కాలంలో కుటుంబ సభ్యుల వివరాలపై సర్వే చేయాలన్నారు.ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ముందస్తు సర్వేను ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పక్కాగా నిర్వహించాలని తెలిపారు. సర్వే నిర్వహణలో వచ్చే సందేశాలు, సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు టెక్నికల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. సర్వేలో తలెత్తిన సమస్యలను టెక్నికల్ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. ముందస్తు సర్వేను ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్‌డిప్యూటీ డైరెక్టర్ డి సుబ్బరాజు,స్టాటిస్టికల్ ఆఫీసర్ సిహెచ్ సతీష్, కుమారి హిమవర్ష,కుమారి హరిత,ఏ వినయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. జన గణన ప్రక్రియను సమర్ధంగా నిర్వహిస్తున్నాం. తహసిల్దార్ గోపాలకృష్ణ. పినపాక,ప్రభాత వార్త,నవంబర్ 15.సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీటెస్ట్(ముందస్తు పరిశీలన సర్వే) జన గణనను సమర్థంగా నిర్వహిస్తున్నామని మండల తహసిల్దార్ గోపాలకృష్ణ తెలిపారు.



మండల పరిధిలోని ఇ బయ్యారం,పినపాక,తోగ్గూడెం గ్రామాలలో నిర్వహిస్తున్న జనగన ప్రక్రియను అయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027లో నిర్వహించే జన గణన కోసం ముందస్తు సర్వే నిర్వహించేందుకు దేశ వ్యాప్తంగా నాలుగు చార్జెస్ మండలాలను ఎంపిక చేయగా,పినపాక మండలం ఒకటన్నారు.ముందస్తు సర్వే పూర్తిగా డిజిటలైజేషన్ తో జరుగుతుందన్నారు. గతంలో జన గణన మ్యాప్‌లతో జరిగేదన్నారు. ప్రస్తుతం డిజిటల్ లేఅవుట్, హెచ్ఎల్‌వో యాప్ తో చేస్తున్నట్టు తెలిపారు.సర్వే కోసం ఈ ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ పూర్తి చేశమని అయన తెలిపారు. శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు నవంబర్ 15 నుంచి 30 వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి జియో ట్యాగింగ్ చేస్తున్నారని తెలిపారు.జియో ట్యాగింగ్ చేసిన ఇంట్లోని వసతుల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు,వచ్చే ఏడాది జనవరి,ఏప్రిల్ మధ్య కాలంలో కుటుంబ సభ్యుల వివరాలపై సర్వే చేయాలన్నారు.ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ముందస్తు సర్వేను ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పక్కాగా నిర్వహించాలని తెలిపారు. సర్వే నిర్వహణలో వచ్చే సందేశాలు,సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు టెక్నికల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.సర్వేలో తలెత్తిన సమస్యలను టెక్నికల్ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. ముందస్తు సర్వేను ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్‌డిప్యూటీ డైరెక్టర్ డి సుబ్బరాజు,స్టాటిస్టికల్ ఆఫీసర్ సిహెచ్ సతీష్, కుమారి హిమవర్ష,కుమారి హరిత,ఏ వినయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. .

## విద్యార్థులకు అభినందనలు

**- జిల్లా స్థాయి క్రీడల్లో ఏంజేపీటీ విద్యార్థుల ప్రతిభ**

**- మణుగూరు ఏంజేపీటీ ప్రిన్సిపాల్ రజిని**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15:





ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఈనెల 6 నుండి 13 వరకు మధిర ఏంజేపీటీ కాలేజీలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మణుగూరు ఏంజేపీ టీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతి ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారని ప్రిన్సిపాల్ రజిని శనివారం తెలిపారు. అండర్ 14 ఖోఖో విభాగంలో మొదటి బహుమతి లాంగ్ జంప్, 100 రన్నింగ్ పోటీల్లో వి. కార్తీక్ తృతీయ బహుమతి, షాట్ పుట్ విభాగంలో ఎం.రమేష్,జీ సంతోష్ లు ద్వితీయ,తృతీయ బహుమతులు అందుకున్నారు.అండర్ 17 విభాగం ఖోఖోలో మొదటి బహుమతి అందుకున్నట్లు ప్రిన్సిపాల్ రజిని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏంజేపీటీబీసీడబ్ల్యూఆర్ సెక్రెటరీ సైదులు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సీవో రాంబాబు వ్యాయామ ఉపాధ్యాయులు ఎం సురేష్, పీడీ వెంకట్రావులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## పీవీ కాలనీలో ఇసుక, కంకర నిల్వలు తొలగించాలి

**- మణుగూరు ఏరియా టీబీజీ కేఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ స్పెషల్ డి క్వార్టర్ ల పక్కన ఉన్న గ్రామానికి రోడ్డు టెండర్ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ చేపడుతున్న రోడ్డు పనుల వల్ల కార్మిక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏరియా టీ బీ జీ కే ఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. అయన శనివారం విలేకరుల తో మాట్లాడారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ పిరమిడ్ ముందుకు ఉన్న స్పెషల్ డి క్వార్టర్ ల మధ్యలో కార్మిక కుటుంబాల సౌకర్యార్థం సింగరేణి యాజమాన్యం ఖాళీ స్థలాన్ని వదిలి వేయడం జరిగిందని సాయంత్రం సమయాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశంలోకి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఆటవిడుపుగా స్వేద తీర్చుకొని చిన్నపిల్లలు ఆటలు, పాటలు పాడుకునేవారని ఇటీవల స్పెషల్ డి క్వార్టర్ ల పక్కన ఉన్న గ్రామానికి సీ



సీ రోడ్డు మంజూరు కావడంతో టెండర్ దక్కించుకున్న గుత్తేదారుడు ఖాళీగా ఉన్న ప్రదేశంలో కంకర, ఇసుక, సిమెంట్ బస్తాలు నిల్వచేసి ఇక్కడి నుంచి రోడ్డు పనుల మెటీరియల్ తరలించడం వల్ల కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.. ముఖ్యంగా కంకర మిషన్ ద్వారా వచ్చే శబ్దానికి రాత్రి షిఫ్ట్ చేసి వచ్చిన కార్మికులు విశ్రాంతి తీసుకోలేక పోతున్నారని అన్నారు. చిన్నారుల ఆటపాటలకు కూడా ఇబ్బందిగా మారిందని సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్డు పనుల మెటీరియల్ ప్రదేశాన్ని మార్పు చేయాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు.

## మణుగూరు ఏరియాలో వాయిదా పడిన మెగా జాబ్ మేళా

**- ఏరియా అధికార ప్రతినిధి ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్15:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఈనెల 19న నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాను అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు.ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించే తేదీని త్వరలోనే తెలియపరచనున్నట్లు, కావున పినపాక నియోజకవర్గం లోని నిరుద్యోగ యువత గమనించగలరని ఆయన తెలిపారు.





## ఘనంగా బిర్సాముండా జన్మదిన వేడుకలు

**- స్ఫూర్తి ప్రదాత బిర్సాముండా**

**- అశ్వాపురం ఆదివాసి జేఏసీ**

అశ్వాపురం ప్రభాతవార్త నవంబర్ 15:



మండల కేంద్రంలో గల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు ఆదివాసీ కార్యాలయంలో ఆదివాసిల ముద్దుబిడ్డ,స్ఫూర్తి ప్రదాత బిర్స ంముండే 150 వ జయంతి వేడుకలను ఆదివాసీ జేఏసీ తరుపున మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పట్టుమని పాతికేళ్ళుయినా రాకముందే ఆగ్లేయులపై పిడికిలి బిగించి పోరాటం చేసిన యోధుడు బిర్సా ంముండా అని,భారత ప్రభుత్వం నవంబర్ 15 తేదీన ఆయన జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించిందని,బిర్సా ముండా 1875 లో జార్ఖండ్ ప్రాంతంలో ఉలిహాట్ గ్రామంలో జన్మించి 1894 లో ఆగ్లేయుల పై తన బృందం తో పోరాటం చేసి వారి ఆస్తులను కొల్లగొట్టి బ్రిటిష్ వారికి సింహ స్వప్నం గా తయారయ్యాడని తెలిపారు. 1990,జూన్ 9న ఆయన జైల్లో తుది శ్వాస విడిచారు. బ్రిటీష్ వారి విష ప్రయోగం వలన ఆయన మృతి చెందినట్టు ఆధారాలు చెపుతున్నాయని అన్నారు.గిరిజన వీరులు స్వాతంత్రం కోసం తమ సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడారని ఆ పోరుబాటలో బిర్సా ముండా, కొమరం భీం,అల్లూరి సీతారామరాజు,కుడుముల పేద బయన్న,చెంచు మల్లు దొర, ఘటం దొర,వంటి వారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ,అయినప్పటికీ కొందరి త్యాగాలకు చరిత్ర లో సరైన స్థానం దక్కలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్,ఆదివాసి సీనియర్ నాయకులు చాప ముత్తయ్య బండ్ల మునేశ్వరరావు,బోడిక వెంకటేశ్వర్లు, పోడియం అనిల్, చింత వెంకటేశ్వర్లు యువత పాల్గొన్నారు.

## ఆదివాసుల ఆత్మ గౌరవ పతాక బిర్సా ముండా

**- అశ్వాపురం తహశీల్దార్ మణిధర్**

అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 15:

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం తహశీల్దార్ ఎ మణిధర్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆరాధ్య దైవం,జన్ జాతీయగౌరవ్ దివస్ బాగంగా బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మణిధర్ మాట్లాడుతూ,1875 నవంబర్ 15న జార్ఖండ్ ప్రాంతంలో ఉలిహాట్ గ్రామంలో జన్మించారని,1894 లో ఆగ్లేయుల దోపిడి దారులకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారని ,తన అనుచరులతో కలిసి ఆగ్లేయుల ఆస్తులను కొల్లగొట్టి బ్రిటిష్ వారికి సింహ స్వప్నం గా ఎదురొడ్డాడని,ఆదివాసీల ఆత్మ గౌరవ పతాక గా బిర్సా ముండా నిలిచాడన్నారు.ఈ కార్యక్రమంలో గిర్ధావర్ లు,జిపిఓ లు తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## కమ్మ వారి కార్తీకమాస వన సమారాధనకు ఆహ్వానం

**టేకులపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:**

కమ్మ సేవా సమితి కొత్తగూడెం వారిచే ఆదివారం కొత్తగూడెం సెంట్రల్ పార్క్ లో జరిగే కమ్మవారి కార్తీక వన సమారాధనకు మండలంలోని కమ్మ కులస్తులు అందరు తరలిరావాలని కొత్తగూడెం కమ్మ సంఘ ప్రతినిధులు బిక్కసాని నాగేశ్వరరావు, మాచవరపు కోటేశ్వరరావు, కూచిపూడి జగన్ కోరారు. టేకులపల్లి కమ్మ సంఘం సభ్యులను శనివారం వారు కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం



సభ్యులు గుడిపూడి సత్యనారాయణ, గుడిపూడి మోహన్ రావు, తోటకూరి నరసింహారావు, ఏలూరి రవి, నెల్లూరి సత్యం, జాలాది అప్పారావు, ఏపూరి సీతయ్య, మామిళ్ళపల్లి శ్రీనివాస్, రాయల అన్వేష్, కందుల వెంకటేశ్వర్లు, ఉన్నం దాసయ్య, తోటకూరి సతీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తూన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు: అబ్దుల్ నబి

**టేకులపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :**





టేకులపల్లి మండల కేంద్రంలోనీ సిఐటీయూ కార్యాలయం వద్ద ఈసం రాణి అధ్యక్షతన అమరజీవి పూనెం కుమారి నగర్, పార్వతి ప్రాంగణంలో జరిగిన సిఐటీయూ మండల ,4 వ మహాసభ జరిగింది.సిఐటియు టేకులపల్లి మండల కన్వీనర్ గా కుంజ హైమావతి, కో కన్వీనర్ గా ఈసం రాణి లు ఏకగ్రీవంగా ఎన్నుకున్న మహాసభ.ఈ సభలో ప్రారంభ ఉపన్యాసాన్ని సిఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత ,అసంఘటిత రంగ కార్మికులు,స్కీమ్ వర్కర్ల ను కట్టు బానిసలుగా వాడుకుంటూ వెట్టి చాకిరీ చేయిస్తూన్నాయని కనీస వేతనాలు ఇవ్వడం లేదని కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు ఊడిగం చేయిస్తున్నాయని. రాబోయే రోజుల్లో ప్రభుత్వం మెడలు వంచి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం నడుం బిగించి, చేయి చేయి కలిపి యావన్మంది కార్మికులు కలిసి కట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటీయు మండల కన్వీనర్ గత మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు.నబి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల తో వెట్టిచాకిరి చేయిస్తున్నాయని అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా వర్కర్లు, హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు, వీ ఓ ఏ లు, గ్రామ పంచాయతీ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నాదని, వెల్ఫర్ బోర్డు ను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు.ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కడుదుల వీరన్న సంఘీభావ సందేశం ఇచ్చారు. అనంతరం నూతన కమిటీ ని 23 మందితో ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా కుంజ హైమావతి కో కన్వీనర్ గా ఈసం రాణి లు ఎన్నికైనారు.ఈ మహాసభలో కుంజ జయ, హలావత్ అనిత, టీ సుజాత, టీ భారతి, చింత చిట్టెమ్మ, భూక్యా మంగి తదితరులు పాల్గొన్నారు.

## కోతులు, కుక్కల బెడద నుండి ప్రజల్ని కాపాడండి

**- సీపీఎం రాష్ట్ర నాయకులు ఏజే రమేష్**

**ఇల్లందు, నవంబర్, 15 ప్రభాతవార్త :**




కోతులు, కుక్కలు, పందుల బెడద నుండి పట్టణ, మండల ప్రజలను కాపాడాలని, సీపీఎం రాష్ట్ర నాయకులు ఏ జె రమేష్ అన్నారు. శనివారం స్థానిక ఏలూరి భవన్ లో విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో కోతులు, కుక్కలు, పందుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు చూసి చూడనట్లుగా ఉండడం సరికాదన్నారు. పాదాచారులు పై ద్విచక్ర వాహనదారుల పై వెంబడించి దాడి చేస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇటీవల కాలంలో అనేకమంది చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయన్నారుప్రజలు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని రోడ్లపై తిరుగుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తక్షణమే వీధి కుక్కలు, కోతులు, పందుల ను ఇల్లందు పట్టణ, మండలం నుంచి తరిమేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి సంధ్య కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, కల్లేపల్లి మరియ, ఈసం వెంకటమ్మ, మదారపు వెంకటేశ్వర్లు, అబ్బాస్, మహమూద్, సత్యనారాయణ కోరి, కధారి వెంకటమ్మ, సుజాత, వెంకన్న, వీరభద్రం ,ఉమాదేవి, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 324 కేసుల పరిష్కారం..

**ఇల్లందు, నవంబర్ 15, ప్రభాతవార్త:**

ఇల్లందు కోర్ట్ ఆవరణలో ఇల్లందు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ లో 324 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి మాట్లాడారు. కక్షి దారులు పంతాలకు పోకుండా రాజీ పడాలని సూచించారు. పోలీస్ కేసులు, మనోవర్తి, గృహహింస, చెక్ బౌన్స్, సివిల్ కేసులు రాజీ చేసుకోవాలన్నారు. విలువైన కాలంతోపాటు డబ్బు వృధా కాకుండా ఆదా చేసుకోవచ్చని తెలిపారు. రాజీ పడితే ఇరువర్గాలు కూడా గెలిచినట్లేనని తెలిపారు. ఒకసారి రాజీ పడితే పై కోర్టుకు వెళ్లి అప్పీల్ చేసుకున్న అవకాశం ఉండదన్నారు. కక్షి దారులు



ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, న్యాయవాదులు దంతాల ఆనంద్, బాలకృష్ణ, అనిల్ కుమార్, రవికుమార్, భరత్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్

**ఇల్లందు అర్బన్, నవంబర్ 16, ప్రభాత వార్త:**



ఇల్లందు ఏరియా జీఎం వి. కృష్ణయ్య ఆదేశాల మేరకు జీఎం కార్యాలయంలోని ఎస్ ఓ టు జిఎం, అధికారుల ఆధ్వర్యంలో శనివారం ఉద్యోగుల కోసం క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు.జెకె కాలనీలోని సి2 క్వార్టర్స్ లో నివసిస్తున్న ఉద్యోగులకు ప్రత్యామ్నాయ క్వార్టర్లు కేటాయించి, అక్కడి సి-2 క్వార్టర్లు డిస్మాంటిల్ చేసి ఆ ప్రదేశాన్ని లెవెల్ చేసి జెకె5 ఎక్స్‌టెన్షన్ ఓసి అవసరాల కోసం వినియోగించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో అర్హులైన ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించి పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, డి.రామస్వామి, అర్హత కలిగిన ఉద్యోగులకు క్వార్టర్ అలాట్‌మెంట్ ఉత్తర్వులు త్వరలో జారీ చేయబడతాయని తెలిపారు. అలాగే క్వార్టర్ అలాట్‌మెంట్ కమిటీ పూర్తిగా పారదర్శక విధానంలో, ఎలాంటి సిఫార్సులు లేదా ఒత్తిళ్లకు తావు లేకుండా, నిబంధనలకు అనుగుణంగా కేటాయింపులు నిర్వహించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహా రాజు, డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ జి. వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్య పరంగా ఎన్ని నిధులైన కేటాయిస్తాం

**- విద్యార్థుల పట్ల అధికారుల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**- వారి ఆరోగ్య పరిస్థితిలను ఎప్పటికప్పుడు సమీక్షించాలి**

**- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**భద్రాచలం ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని గిరిజన, ఎస్సీ వెల్ఫేర్, గురుకుల, మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల పట్ల సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తప్పనిసరిగా ఆ పాఠశాలలను సందర్శించి వారి మానసిక స్థితిగతులను గమనించాలని తెలంగాణ రాష్ట్రం షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం, వికలాంగులు, సినియర్ పౌరులు మరియు లింగ మార్పిడి సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలపై జిల్లా మరియు యూనిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రతి పాఠశాలలకు సమస్యలు లేకుండా చూస్తామని, విద్య పరంగా ఎన్ని నిధులైన కేటాయిస్తామని అన్నారు. జెసి మరియు ఆర్డీవో, జిల్లా స్థాయి అధికారి నుండి ప్రతి ఒక్కరూ 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని పాఠశాలలను విజిట్ చేసి పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను వారి సమస్యలను తెలుసుకొని ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెడికల్ క్యాంపులు నిర్వహించేలా చూడాలని అన్నారు. భవిష్యత్తులో ఐటీడీఏలకు రావలసిన అన్ని శాఖల గ్రాంట్లు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని పోయి వచ్చేలా చూస్తామని, ఉపాధ్యాయులపరంగా, గిరిజన గ్రామాల రోడ్ల సమస్యలు, అన్ని పాఠశాలల్లో పక్కాభవనాల సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు విద్యా వైద్యం, స్కిల్ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్, మ్యూజియం అభివృద్ధి, ఉద్దీపకం, ఫారెస్ట్ పోడు భూముల సమస్యలు, గిరిజన గ్రామాలలో ఇంజనీరింగ్ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు నెలకొన్న సమస్యల గురించి ఐటీడీఏ పీవో బి రాహుల్ మంత్రి దృష్టికి తీసుకొని పోయారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రాం సహాయం రెడ్డి, పినపాక ఇల్లందు అశ్వరావుపేట శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ రెడ్డి, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టి సి ఆర్ టి ఐ డైరెక్టర్ సమూజ్వాలా, ట్రై కార్ జిఎం శంకర్రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు పట్ల హర్షం



<u>*వైరా టౌన్ నవంబర్ 15 (ప్రభాత వార్త)*</u>

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా వి. నవీన్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు ఆధ్వర్యంలో వైరా యాదవ సంఘం తరుపున స్వీట్స్ పంపిణీ చేసి బాణాసంచా కాల్చి విజయోత్సవాలు జరుపుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేయాలని రాష్ట్ర మంత్రులు మరియు ఖమ్మం జిల్లా నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలంగాణా రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యూహాత్మకంగా గెలుపు దిశగా ప్రయాణం చేసి ఘన విజయం సాధించిన సందర్భంగా వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా వైరా పట్టణంలో విజయోత్సవాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు 4 డివిజన్ అధ్యక్షులు వాడపల్లి రామారావు, వైరా మండల యాదవ సంఘం యూత్ అధ్యక్షుడు తోటకూర వీరబాబు యాదవ ద్వారకా నగర్ మహిళలు పాల్గొన్నారు.

## గండుగులపల్లి లో మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు



<u>*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :*</u>


గండుగులపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుమ్మల అభిమానుల సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి అక్కడకు విచ్చేసిన కార్యకర్తలకు అభిమానులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ రైతాంగ ప్రయోజనాలకు ఎనలేని కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవడం సంతోషమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లో మంత్రి తుమ్మలతో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, శ్రీను, నియోజకవర్గ నాయకులు కె.వి సత్యనారాయణ, ఎర్ర వసంతం, ఎర్ర గొర్ల రాధయ్య, ఎల్లిన మురళి, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, సత్య ప్రసాద్, కాసాగాని ప్రసాద్, జేమ్స్ ,వెంకటరమణ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణోత్సవం!

<u>*తిరుమలాయపాలెం, నవంబర్ 15(ప్రభాత వార్త)*</u>

పిండిప్రోలు గ్రామపంచాయతీ శివారు శ్రీ వీర కాశీ పట్టణంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవాన్ని ఆలయ పూజారి మడి కంటి వీరభద్ర స్వామి వేద పండితులు పూజారి లక్ష్మణ్ శర్మ ఘనంగా నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తల చైర్మన్!!!మడికంటి వీరభద్ర స్వామి, సుగుణమ్మ(గురుమాత)మడి కంటి శంకర్ (గురుస్వామి)మడి కంటి నాగమణి ధర్మపత్నిలు మాట్లాడుతూ, వీర కాశీపట్నం13వ వార్షికోత్సవాలు!!స్వస్తిశ్రీ వ్యవహారి!!కచంద్రమనేనా విశ్వాసు!!నామ పవిత్ర కార్తీక మాస బహు!!!ళఏకాదశి సందర్భంగా వీర కాశీపట్టణం !!శివాలయంలో !!అభిషేకాలు ఆకాశదీపం!!దీపోత్సవం శివపార్వతుల కళ్యాణం!!సందర్భంగా రేసు సత్తిరెడ్డి, సునీత దంపతులు భర్మావత్!!నాగేంద్రబాబు, రేణుక దంపతులు బాడిస వీరన్న,సరస్వతి దంపతులు భర్మావత్ రంగా, బుజ్జి దంపతులు పీటల మీద కూర్చోవడంతో!!!శివపార్వతుల కళ్యాణాన్ని!!!ఘనంగా నిర్వహించామని, ఆలయానికి వచ్చి!!!నభక్త జనానికి!!!మహా అన్నదానం!!!కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్త అశేష జనం పిండిప్రోలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల జన్మదినం పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు రగ్గులు పంపిణీ



<u>*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజువేడుకను పురస్కరించుకొని అశ్వారావుపేట మున్సిపాలిటీ పారిశుద్ధ్యకార్మికులకు రగ్గులు పంపిణీ చేశారు. శనివారం స్థానిక మున్సిపాలిటీకార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు 55 రగ్గులు అందజేశారు. ఈకార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, మున్సిపల్ కమీషనర్ బి నాగరాజు, జేష్ట సత్యనారాయణ చౌదరి, జల్లిపల్లి దేవరాజ్, సత్యవరపు బాలగంగాధర్,బాణాల నారాయణ, నార్లపాటి రాజశేఖర్, సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

<u>*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త:*</u>

నేడు అనగా ఆదివారం అశ్వారావుపేట పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయంఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డువిస్తరణ పనులలో భాగంగా నూతన కరెంట్ టవర్స్ పై 33కెవి, 11కెవి, ఎల్టివైర్స్, ఇరువైపులా పాత పోల్స్ తీసివేసి కొత్త పోల్స్ వేయడంజరుగుతుందని కావున ఆదివారం పట్టణంలో ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 12 గంటలవరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సక్కుబాయి చిత్రపటానికి నివాళులర్పించిన జగన్నాథ రెడ్డి



<u>*కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*</u>

కామేపల్లి మండలం గోవింద్రాల బంజగ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ కుటుంబాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షు లు గింజల నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపిటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి శనివారం పరామర్శించారు. లక్ష్మీనారా యణ మాతృమూర్తి బొడ్డు సక్కుబాయి ఇటీవల మృతి చెందటంతో వారి కుటుం బ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.సక్కుబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యురా లు సునీత లక్ష్మీనారాయణ, రహీం, ఇమామ్,కాంగ్రెస్ శ్రేణులు,స్థానికులు తది తరులు పాల్గొన్నారు.

## చిన్నారి పాపకి అండగా ఉంటా..!

<u>*తిరుమలాయపాలెం, నవంబర్ 15 ప్రభాతవార్త:*</u>

బలరాం తండాలోని నిరుపేద కుటుంబానికి చెందిన ధరావత్ పంతు కూతురు మల్లికను కూసుమంచి మండలంలోని గైగోళ్లపల్లి శివారు సంధ్యతండాకి చెందిన భూక్యా ఉపేందర్ తో వివాహం జరిపించారు. గర్భవతిగా ఉన్న సమయంలో మల్లిక పండంటి పాపకు జన్మనిచ్చిన తర్వాత ఆరోగ్యం క్షీణించి మృతిచెందింది.రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం కావడంతో పాప పోషణ వారికి భారంగా మారింది.పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్యే కందాళ స్థానిక బిఆర్ఎస్ నాయకులు విషయాన్ని తెలుపగా స్పందించిన ఆయన స్వయంగా పంతు కుటుంబాన్ని సందర్శించి మల్లిక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పాప పరిస్థితి వివరాలు తెలుసుకుని ముప్పై వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించారు.భవిష్యత్ లోనూ చిన్నారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.డిల్లి పర్యటనకు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం, గోవింద సురేష్,లపంగి రాములు చింతలపాలెం అడ్ రోడ్ వద్ద మాజీ ఎమ్మెల్యే కందాళను కోరగా వారికి నలభై వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.




## మద్ది ఆంజనేయ స్వామిని దర్శించుకున్న తుమ్మల



<u>*దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త:*</u>



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జంగారెడ్డిగూడెం సమీప ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిసీతారామాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. సతీ సమేతంగా మంత్రి తుమ్మలస్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ క్రమంలో ఆలయంలో పురోహితులఆధ్వర్యంలో వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఇదిలా ఉండగా దేవస్థాన కమిటి తుమ్మలను సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## నేడు పట్వారిగూడెంలో ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమం

<u>*దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త:*</u>



నేడు అనగా ఆదివారం మండల పరిధిలోని పట్వారిగూడెం పాఠశాలలో ఎన్ఎస్ఎస్క్యాంప్ ముగింపు కార్యక్రమం జరుగుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్రాష్ట్ర కోశాధికారి కోర్స వెంకటేష్ దొర తెలిపారు. ఈ కార్యక్రమానికికాకతీయ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ ఈసంనారాయణ వస్తున్నారని కావున వారికి ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీతరపున స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బిఆర్ఎస్ కన్వీనర్గా జుజ్జూరి వెంకన్న బాబు

<u>*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త:*</u>




బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట మండల కన్వీనర్గా జుజ్జూరి వెంకన్నబాబునియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అద్యక్షులు రేగా కాంతారావువెంకన్నబాబు నియామకాన్ని శనివారం ప్రకటించారు. పార్టీ నిర్మాణంలోనిలోపాలు సరిదిద్ది, అన్ని మండలాలు, పట్టణాలకు బాధ్యులను నియమిస్తున్నట్లుఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పార్టీని బలోపేతం చేసిత్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయమేలక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.




# శ్రీ రామ అవదూత శ్రీ రాజరాజేశ్వరి మాతల 34 వ వార్షిక మహోత్సవం

వైరా రూరల్ నవంబర్ 15 (ప్రభాతవార్త )

వైరా మండలం తాటిపూడి గ్రామంలోని వేంచేసియున్న శ్రీరామ అవధూత శ్రీ రాజరాజేశ్వరి మాతల మందిరంలో 34వ వార్షిక మహా సప్తహ కార్యక్రమాలు మందిర నిర్వాహకులు గుండోజి గోపయ్య శ్రీ రాజేశ్వరనంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్తీక్ బహుళ ఏకాదశి సందర్భంగా పత్యంగిరిదేవి హోమంసామూహికసత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు కార్తీక పౌర్ణమి ప్రారంభం నుండి ప్రతిరోజు దేవతామూర్తులైన శ్రీ లక్ష్మీ ్మ గణపతి హోమం రుద్ర హోమం మహాలక్ష్మి ్మ అమ్మవారి హోమం మూలమంత్ర హోమం ఆదిత్యాది నవగ్రహ హోమాలు హనుమాన్ చాలీసా పారాయణం హరే రామ సంకీర్తన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు గుండోజీ




గోపయ్య రాజేశ్వరనంద స్వామి మాట్లాడుతూ తాటిపూడి గ్రామంలో శ్రీరామ అవధూత శ్రీ రాజరాజేశ్వరి మాతల మందిరం నిర్మాణం చేపట్టిన నాటి నుంచి కార్తీక మాసంలో ఏకధాటిగా 34 సంవత్సరాలుగా హరే రామ సంకీర్తన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్తీక మాసంలో ఏకనామ హరే రామ నామ సంకీర్తన చేయటం వలన ఈ ప్రాంత ప్రజలకు భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు హరే రామ సంకీర్తన నామ నామ జపాన్ని అర్పించేందుకు పలు జిల్లాల నుండి వందలాది మంది భక్తులు విచ్చేసి హరే రామ సంకీర్తననామస్వరాన్నిఆలపించారని తెలిపారు ప్రతిరోజు శ్రీరామ అవధూత శ్రీ రాజరాజేశ్వరి మాతల మందిర ప్రాంగణంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 17వ తేదీన కార్తీక బహుళ త్రయోదశి రోజున శ్రీరామ హోమం జరుగుతుందని తెలిపారు పూజా కార్యక్రమాన్ని ఆగమ వాస్తు జ్యోతిష్య ప్రతిష్టాచార్యులు సింహ తలాట సువర్ణ దాసోజు పరిపూర్ణ చార్యులుఆధ్వర్యంలోనిర్వహించారు మందిర నిర్మాణ అభివృద్ధికి భక్తులు బెల్లంకొండ బాబురావు వెంగళరావు దివంగతులైన స్వర్గీయ బండి అనంతరామయ్య బండి రాఘవరావులుదాతలు సహాయ సహకారాలు అందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో గోవిందమాంబ మందిర అర్చకులు భక్తులు పాల్గొన్నారు

# మూగబోయిన పల్లెలు.ఆశావాహుల ఆశలపై నీళ్లు..

## నిరాశతో ఆశావాహులు ఎలక్షన్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూపులు.

ఏన్కూరు,నవంబర్ 15, ప్రభాత వార్త :

స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..రాష్ట్ర ప్రభుత్వం అ సెంబ్లీలో బిల్లు ఆమోదించి..గవర్నర్ ఆమోదించడానికి బిల్లు పంపడంతో పెండింగ్ లో ఉన్న విషయం పాఠకులకు విదితమే..దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో నెం బర్ 9 ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమైంది.మొదటి రో జు నామినేషన్లు నమోదు కాగా ఎట్టకేలకు హైకోర్టు నాలుగు వారాలపాటు స్టే విధిం చడంతో పల్లెల్లో అప్పుడే మొదలైన ఎన్నికల సందడి ఆగిపోయింది.దీంతో ఒక్క సా రిగా పల్లెలు మూగపోయాయి.ఒకపక్క ఆశావాహులలో నిరుత్సాహసం నెలకొంది. దీంతో గ్రామాలలో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణము ఏర్పడింది.ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ..ప్రస్తుతం ప్రభుత్వం బీసీలకు 23 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో జారీ చేసి దానికి అనుగుణంగా సీట్లు ప్రకటించింది.తాజాగా కోర్టుతీర్పు నేపథ్య ములో గతంలో బీసీలకు ఉన్న 23 శాతం



రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహిస్తే..19 శాతం మేర బీసీలకు సీట్లు తగ్గనున్నాయి.పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వ హిస్తే బీసీలలో 19 శాతం సీట్లు తగ్గితే మొత్తంలో జనరల్ సీట్ల సంఖ్య పెరగనుంది. మొత్తంగా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెల కొంది.నిరాశలో ఆశావాహులు. స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు బ్రేక్ వేసి నేపథ్యంలో ప్రధాన పార్టీల కేడర్ ఆశా వాహులలో తీవ్ర నైరాశ్యం నె ల కొం ది . ఎ ం చా య ి తీ పాలకవర్గాలు..జడ్పిటిసి..ఎంపీటీ సీల పదవీకాలం పూర్తయి ఏడాదిన్నర కాలం గడిచింది.బీసీలకు 42 శాతం రిజర్వేష న్ అమలు చేస్తూ జీవో విడుదల చేయడంతో బీసీ సుదీర్ఘకాలంగా ఎన్నికలకు కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వం వివిధ వర్గాలకు దక్కే స్థానాలు సం ఖ్య అనూహ్యంగా పెరిగింది.ఎన్నికల నోటిఫికేషన్ సైతం విడుదల కావడంతో పెద్ద సంఖ్యలో ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.తాజాగా ఎన్నికల నిర్వహణ నిలిచి పోనుండటం ఆశావాహులు ప్రధాన పార్టీలు క్యాడర్ లో నైరాశ్యాన్ని నింపింది.కోర్టు తీర్పు ప్రకారం కనీసం నెలరోజుల తర్వాతే ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చే అవ కాశం కనిపిస్తుంది.ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా బీసీలకు రిజర్వేషన్లలపై కోర్టులో తే లేవరకు వేచి చూస్తారా..అన్న దాని పైనే ఆసక్తి నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల ని ర్వహణపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ గ్రామాలలో కొనసాగు తుంది.తమ ఆయా గ్రామాలలో ఎన్నికల వాతావరణం నెలకొంది.దీంతో ఆశావాహు లు తమ తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్లు కూడా వేశారు.దీంతో స్థానిక సంస్థలు ఎన్నికలకు బ్రేకు పడిపోయింది. రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికల బరి లో నిలవాలనుకున్న వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది.కొద్దిరోజులుగా అధికార యంత్రాంగం ఓటర్ల జాబితా..పోలింగ్ కేంద్రాల గుర్తింపు..సిబ్బందికి శిక్షణ..రిజర్వేష న్ల ప్రకటన..ఎన్నికల షెడ్యూల్ పై కసరత్తు చేసి పెట్టారు.హైకోర్టుతీర్పుతో ఆశావాహు ల ఆశలకు మరోసారి నిరాశ ఎదురైంది.ప్రభుత్వం నిర్ణయం కోసం ఆశావాహులు ఎ దురు చూడక తప్పడం లేదు.

# కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు గిట్టుబాటు

## మాధారంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం: సొసైటీ చైర్మన్ దుగ్గినేని

కారేపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త

రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలంటే దళారుల వద్దకు వెళ్లవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు పంటలు తీసుకొస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు . సింగరేణి మండలం మాదారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ పాలకవర్గం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ : రైతుకు అన్ని విధాల సహకరిస్తూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందనిఅన్నారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతుకు గిట్టుబాటు ధర



లభిస్తుందన్నారు. మొక్కజొన్న పంట అధికంగా పండిస్తున్న మాధారం ప్రాంతంలో కొనుగోలు కేంద్రం కావాలని సొసైటీ పాలకవర్గం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టి తెచ్చి ఎమ్మెల్యే సహకారంతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి మండ లంలో విశ్వనాథపల్లి, మాధారం, ఎర్రబోడు, సింగరేణి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం ఐకేపీ, సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరి ధాన్యంకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, ్డెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, కొత్తూరి రామారావు, కార్యదర్శి బల్లు హనుమంతరావు, ఏఈవో చంద్రకళ, మాజీ ఎంపీటీసీ భాగం రూపా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, రైతు ప్రతినిధులు బానోత్ రాంమూర్తి , కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి అప్పారావు, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, రైతులు భాగం వెంకటప్పారావు, భాగం నాగేశ్వరరావు, కాసాని లక్ష్మి ్మనారాయణ, పాపినేని నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, రఘు, మంకిన్ని చిన్న సైదయ్య, పిల్లలమర్రి వీరన్న, జాటోత్ వీరన్న, కుర్ర శ్రీను, గుర్రం నర్సింహారావు, తొగరు శ్రీను పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసమే భవిష్యత్తు మనుగడకు మార్గదర్శకం




కారేపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు లభించే క్రమంలో తమ కెరియర్ను ఎంచుకోవాలని వారి ఆత్మవిశ్వాసమే భవిష్యత్తు మనుగడకు మార్గదర్శకంగా నిలుస్తుందని లో కళాశాల పూర్వ విద్యార్థి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఏఈ నగేష్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు శనివారం విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. కళాశాలలో గతంలో చదువుకున్న పూర్వ విద్యార్థి నగేష్ ఎంతో కష్టపడి సూర్యాపేటలో విద్యుత్ శాఖ నందు ఉద్యోగం లభించిన విధానాన్ని ప్రిన్సిపల్ విజయ కుమారి విద్యార్థులకు తెలుపుతూ అలాగే మీరు కూడా భవిష్యత్తులో ఉన్నత ఉపాధి అవకాశాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి అధ్యాపక సిబ్బంది ఏఈకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏ ఈ కెరియర్ గైడెన్స్ వచ్చి వివరిస్తూవిద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అనేది నైపుణ్యాలు, బలాలు మరియు ప్రపంచ అవకాశాలకు అనుగుణంగా సరైన కెరీర్ను ఎంచుకోవడానికి సహాయపడే ఒక మార్గదర్శకత్వం. అని అన్నారు. ఇది విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి వృత్తిపరమైన మార్గాన్ని రూపొందించుకోవడానికి అవసరమైన జ్ఞానం సాధనాలను అందిస్తుందని తెలిపారు సరైన మార్గాన్నిఎంచుకోవడంలో సహాయపడటం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు.విద్యార్థులు తమబలాలు, బలహీనతలు మరియు ఆసక్తులను అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుందని తెలిపారు.విద్యార్థులు తమ నైపుణ్యాలు, బలాలు ఆసక్తులపై దృష్టి సారించాల్సి ఉంటుందని వారికి ఏ సబ్జెక్టులు ఇష్టమో ఏ పనులలో వారు రాణిస్తారో ఆలోచించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాన్ని వివరిస్తూ పలు ఆసనాలు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ సుధారాణి శ్రీనివాస్ కొండపల్లి శేషు ప్రసాద్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మధు మేహ దినోత్సవం

ఏన్కూరు,నవంబర్ 15, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జా తీయ మధుమేహ నివారణ దినోత్సవం వేడుకలను కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా..మధుమేహంపై



అవగాహన ర్యాలీని నిర్వహించా రు.అనంతరం మధుమేహం గురించి హెల్త్ ఎడ్యుకేషన్ లో భాగంగా మధుమేహం లైవ్ ప్రోగ్రాం టీవీలో ప్రసా రం చేసి చూపించి ఆరోగ్య నియమాలు డైట్ చార్ట్ క్షుణ్ణం గా ప్రజలకు వివరించారు.టీవీ ప్రోగ్రామ్ ద్వారా డిఎం హెచ్ ఓ రామారావు.. కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ సీతారాములు గుండె సంబంధిత స్పెషలిస్ట్,ఎండో క్రైనాల జీ డాక్టర్ గణేష్,నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వేణుగోపాల్,ఏన్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు వైద్య సి బ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఆశా వర్కర్లు,మండల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

పెనుబల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా వి.యం. బంజరు గ్రామపంచాయతీ పరిధిలో గల ఆర్కే ఫంక్షన్ హాల్ నందు శనివారం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి వెంకటేశ్వరరావు, పంది వెంకటేశ్వరరావు, కీసర శ్రీనివాసరెడ్డి, సోమరాజు సీతారామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మోరంపూడి బాబురావు, ఆలుగోది చిన్న నరసింహస్వామి, చీకటి రామారావు, నవజీవన్, కిరణ్ కుమార్, రాజా తదితరులు పాల్గొన్నారు.






## ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఐడిసి చైర్మన్ మువ్వ ప్రత్యేక పూజలు....


సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త : సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో ఏం చేసియున్న శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం టిజి ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడి పూజలో పాల్గొని మెట్టు పూజ చేసి జ్యోతులు వెలిగించారు. ఈకార్యక్రమంలో కాకతీయ కాలేజ్ కరస్పాండెంట్ కూసంపుడి మధు, ఆలయ కమిటీ నిర్వాహకులతో



ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ, రాగాల చంద్ర రెడ్డి, గాదె నాగు, తోట కిరణ్, ఉబ్బల వెంకటేశ్వర రావు, విష్ణు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ కేర్ హాస్పిటల్‌ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర....

సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త: సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఖాసీం షేక్ (యమ్.డి. జనరల్ మెడిసిన్) సత్తుపల్లి పట్టణం కాకర్లపల్లి రోడ్ లో నూతనంగ ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ హాస్పిటల్ ని సందర్శించి డాక్టర్ ఖాసీం షేక్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య. వీరితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు



ఉమామహేశ్వరరావు, దొడ్డ శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మల్లూరి అంకంరాజు, చంద్ పాషా, వల్లభనేని పవన్, వేణు తదితరులున్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు...

సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త: స్థానిక బాలికల హైస్కూల్ నందు సత్తుపల్లిఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యం లో బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగ జరిగిన కార్యక్రమంలో భాగంగా చెడుస్పర్శ మంచి స్పర్శ ఆహారం ఆరోగ్యం శరీర పరిశుభ్రతల గురించి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి డి పి ఓ ఎస్.కె మెహర్ ఉన్నీసా బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం నాగేశ్వరావు సూపర్వైజర్స్ గంగాజలం, రజిని, రమాదేవి



,అంగన్వాడీ టీచర్లు స్కూల్ బాలికలు హాజరైనారు.

## సత్తుపల్లిలో ఘనంగా మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు...

**- రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని రోగులకు పండ్లు , పాలు, బ్రెడ్స్,ఈ సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి, డిసిసిబి డైరెక్టర్ చల్ల గుండ్ల కృష్ణయ్య, పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు,గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు కమల్ బాషా పింగళి శామ్యూల్ , మానుకోట ప్రసాద్, మదర్ తెరిసా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ నాయుడు వెంకటేశ్వరావు,తదితర పార్టీ కార్యకర్తలు అభిమానులు హాజరైన వారిలో ఉన్నారు. మండల పరిధిలో



కిష్టారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నరుకుల్ల అప్పారావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామంలోని పలువురికి మిఠాయిలు పంచిపెట్టి, రోగులకు పండ్లు బ్రెడ్స్ అప్పారావు పంపిణీచేయడం జరిగింది.మద్దిఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేసిన మంత్రి తుమ్మల..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం సమీపంలో ఉన్న మద్దిఆంజనేయస్వామి దేవాలయంలో పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సతీమణి భ్రమరాంబ హాజరై శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయం అధికారులు మంత్రి తుమ్మల నాగేశ్వరావు, భ్రమరాంబ దంపతులను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు.

## కల్లూరులో ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

**కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివ తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా కల్లూరు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు సత్తుపల్లిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కుమ్మర శాలివాహన కార్తీక వన సమారాధన మహోత్సవం...

**- హాజరు కానున్న ఎమ్మెల్యే...**

**- నవ్వులూరి సూర్య చంద్రరావు తోటలో సర్వం సిద్ధం**

సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త : సత్తుపల్లి మండల కుమ్మర




శాలివాహన ప్రజాపతి ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన సంఘం నిర్వహిస్తున్న కార్తీక వన సమారాధన మహోత్సవము ఆదివారం ఉమ్మడిఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి కమిటీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. మండల పరిధిలోని కాకర్లపల్లి రోడ్డు పరుపుల ఫ్యాక్టరీ ఎనుకవైపు గల నవ్వులూరి సూర్య చంద్రరావు తోటలో నిర్వహించ తలపెట్టిన ఈ వనమహోత్సవం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. అత్యంత ఘనంగా కుమ్మర శాలివాహన ప్రజాపతి ఖమ్మం జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టినఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందతో పాటు శాలివాహనుల ఆణిముత్యా లు కొలిచలం పూర్ణచంద్రరావు కేవిస్పీ ఎన్నారై, కేజీవి సరిత డిసిపి విజయవాడ, సిలివేరు పిచ్చే శ్వరరావు, ఏఎస్ పి, అన్నవరపు అంజయ్య, ఏఎస్పి బెటాలియన్ గంగారం, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురంవెంకయ్య విజయవాడ, ఐలాపురం భాస్కర శ్రీనివాసరావు, ఐలాపురం రాజా హోటల్ ఐలాపురం, గుమ్మడిదల సుబ్బారావు రిటైర్డ్ ఎస్పీ, ఖమ్మం తాసిల్దార్ దొడ్డవరపు సైదులు, శ్రీమతి దేవిక రాణి ఉ దాయారు, ప్రథమ మహిళా శిల్పి తాడేపల్లిగూడెం, వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆచంట వరప్రసాద్, సత్తుపల్లి చెవి ముక్కు దంత వైద్యులు సోమనపల్లి ఉమామహేశ్వరరావు, సోమన పల్లి ఉదయ కిరణ్ కుమార్, తదితరులు హాజరుకానున్నారు. ఈ వన సమారాధన కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కుమ్మర శాలివాహన సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## గుండు పుల్లయ్య దశదినకర్మలో పాల్గొన్న మంత్రి తుమ్మల...

సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు గుండు ఉమా మహేశ్వరరావు తండ్రిస్వర్గీయ గుండు పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. సత్తుపల్లి పట్టణంలోని ఆయన స్వగృహంలో శనివారం దశదినకర్మలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై స్వర్గీయ గుండు పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యు లైన గుండు ప్రసాదు, గుండు ఉమా మహేశ్వరరావు, గుండు శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో గుండు పుల్లయ్య తనతో ఎప్పుడు వెన్నంటి ఉండేవాడని పుల్లయ్య తో మంత్రి తుమ్మలకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మంత్రి తుమ్మల వెంట చలసాని సాంబశివరావు, వెల్ది జగన్మోహన్ రావు, డిసిసిబి డైరెక్టర్ చల్ల గుండ్ల కృష్ణయ్య, మానుకోట ప్రసాదు, పార్టీ మండల పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదే చెన్నారావు ల తో పాటు కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## ధాన్యం పెండింగ్ బోనస్ ను వెంటనే చెల్లించాలి

### సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్

*నేలకొండపల్లి, నవంబర్15 (ప్రభాతవార్త):*

గత యాసంగిలో రైతులు సాగుచేసిన ధాన్యానికి ఇవ్వాల్సిన పెండింగ్ బోనస్ ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు మండల సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం సిపిఎం నాయకులు రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ గత యాసంగిలో రైతులు సాగు చేసిన ధాన్యానికి క్వింటాకు రూ.500లు బోనస్ చెల్లించకుండా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. ఏడాది గడుస్తున్నా పెండింగ్ బోనస్ ను చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరానికి రూ.40 వేలు, పత్తి పంటకు రూ.30 వేలు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సిపిఎం పార్టీ కార్యకర్తలు అధ్యయనం చేయడంతో పాటు ప్రజలను చైతన్యవంతం చేసి పోరాటాలను రూపొందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు,!! మండల సిపిఎం కార్యదర్శి కే.వి. రామిరెడ్డి, సిపిఎం మండల నాయకులు ఏటుకూరి రామారావు, భూక్యా కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, శీలం అప్పారావు, బలుసు ప్రమీల, పొన్నం శివరాజు, గురజాల వెంకటేశ్వర్లు, పోతనబోయిన పెరుమాళ్ళు, దండా సైదారావు, నెల్లూరి నాగేశ్వరరావు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి....

### సంఘం జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్...

### పోస్టర్ ఆవిష్కరించిన ఆహ్వాన సంఘం అధ్యక్షులు గుర్రం కాంతారావు...

*ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త*

ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల "మా" కాంప్లెక్స్ హాల్ లో ఈనెల 20 వ తేదీన జరగనున్న ఎస్ఎఫ్ఐ 47వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అన్నారు. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని నాయుడుపేట వద్ద గల బీబీఎం స్కూల్లో మహాసభ పోస్టర్ ను ఆహ్వాన సంఘం అధ్యక్షులు గుర్రం కాంతారావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ...విద్యారంగ సమస్యలపై గత 55 ఏళ్లుగా అలుపెరగకుండా పోరాటం చేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. ఎస్ఎఫ్ఐ మహాసభలు ఖమ్మం రూరల్ మండలంలో మొట్టమొదటిసారి జరపడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేసిన వారు ఆయా రంగాల్లో జీవితంలో ఉన్నత స్థితికి వెళ్లారని, సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్నారని అటువంటి క్రమశిక్షణ గల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు అన్నివిధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శీలం ఉమేష్, గాదె వరుణ్ కుమార్, మండల నాయకులు నవదీప్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



## బిహార్ లో ఎన్డీయే విజయం చారిత్రాత్మకం

### బిజెపి పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):*



బిహార్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి ప్రజలు చారిత్రాత్మకం విజయం కట్టబెట్టారని బిజెపి పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూబీహార్ లో రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని తిరస్కరించి ఎన్డీయే ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం ద్వారా జరుగుతున్న పురోభివృద్ధి ఇకపైనా కొనసాగించాలని నిశ్చయించుకున్నారు. అందుకే అక్కడి ప్రజలు ఎన్డీయేకు బంపర్ మెజారిటీ ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఓటమికి ఎన్నికల కమిషన్ను దోషిగా చూపించే చౌకబారు రాజకీయాల్లోనే మిగిలిపోయిందని ఆయన విమర్శించారు. బీహార్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్తో చీకటి ఒప్పందాలు, కోట్ల రూపాయలు డబ్బులు పంపిణీ చేసినందుకే కాంగ్రెస్ గెలిచిందని ఆయన అన్నారు. ఎలక్షన్ కమిషన్పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు సమాధానం చెప్పాలన్నారు. ప్రజా సమ స్యల పై కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు సాధించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకత్వంలో బిజెపి శ్రేణులు పోరాటం కొనసాగుతుందని ఆయన చెప్పారు. తెలంగాణలో బీజేపీ ప్రభంజనం వస్తోం దని చెప్పారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి సహకారంతో వారి సూచనలతో పని చేస్తామని, జిల్లాలో బీజేపీ శక్తిని ఎవ్వరు ఆపలేరని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చూపుతామని ఆయన చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉందిఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):*

ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉందని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. శనివారం అప్పలనరసింహాపురం గ్రామం లోని నర్సరీని ఆయన సందర్శించి పరిశీలించారు. సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఎంపీడీవో యం.యర్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చెప్పారు. స్థానిక బ్లాక్ ప్లాంటేషన్ లో నాటిన 6 వేల మొక్కలను సంరక్షి ంచాలని ఆయన అన్నారు. ప్రతీ మొక్క కు పెన్సింగ్ ను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. రహదారుల వెంట నాటిన మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన చెప్పారు. ప్రతీ పల్లె పచ్చటి వాతావరణంతో కళకళలాడేలా మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతీ మొక్కకు లెక్క చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇబ్రీహిం. ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ పగిడికత్తుల గోపి, క్షేత్ర సహాయకులు మేరుగు పుల్లయ్య పాల్గొన్నారు.






## బాధిత కుటుంబాలకు కందాళ పరామర్శ..

*కూసుమంచి, నవంబర్ 15 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కిష్టాపురం గ్రామానికి చెందిన మడవ



సునీత, కొక్కిరేణి సతీష్, కొక్కిరేణి నాగమణి, జుజూరాలపేట గ్రామం బక్కతట్ల వెంకటేష్, మంగళి తండా మాజీ ఎంపీటీసీ బానోత్ మంగ్య నాయక్, ఈశ్వర్ మాదారం అప్పల కోటమ్మ, షేక్ సైదులు, యారబోలు నారాయణరెడ్డి, రాజుపేట్ట బజార్ మిట్టెగడవల గోవింద్, రాజుపేట గ్రామం సబ్బు యాంకమ్మ కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, పార్టీ బాధ్యులు ఆసిఫ్ పాషా, వడ్యా బాలకిష్ణ ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ బాధ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రజల అభిమానమే పెద్ద పదవి మాజీ ఎమ్మెల్యే:కందాళ



*తిరుమలాయపాలెం, నవంబర్ 15(ప్రభాత వార్త*

)ప్రజలకు సేవ చేయటానికి పదవులతో పని లేదని, ప్రజల అభిమానమే పెద్ద పదవి అని పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఇంచార్జీ కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మాదిరిపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. పిండిప్రోలు గ్రామంలో ఇటీవల మరణించిన కట్టెజు గోవిందమ్మ కుటుంబాన్ని సందర్శించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వేదుళ్ల చెరువు గ్రామంలో సీనియర్ జర్నలిస్టు చిరసవాడ సత్యం మాతృమూర్తి నాగమ్మ మరణించగా ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని సందర్శించి, నాగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కుమారులు సత్యం, వెంకటేశ్వర్లు కి మనోధైర్యం కల్పించారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న సత్యం కుమారుడితో మాట్లాడి విజయవంతంగా మెడిసిన్ పూర్తి చేసి తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చేలా ప్రజలకి వైద్య సేవలు చేయాలని సూచించారు. తదుపరి పులకాని మంగమ్మ మరణించిన విషయం తెలుసుకుని ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పించారు.

## వధూవరులనుఆశీర్వదించిన ప్రముఖులు

*వైరా పట్టణం నవంబర్ 15 (ప్రభాత వార్త)*

వైరా లయన్స్ క్లబ్ చార్టర్ సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ మధులత దంపతుల ఏకైక కుమార్తె వైదేహి - వంశీ తో వివాహం అత్యంత వైభవంగా జరిగింది. వివాహ కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు పులిపాటి ప్రసాద్ ,పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మురళీకృష్ణ కట్టా కృష్ణార్జునరావు , పారుపల్లి కృష్ణారావు దూళిపాళ్ల నాగేశ్వరరావు పై బుచ్చి రామారావు గద్దె నీరజ ఉండ్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు వనమా విశ్వేశ్వరరావు మణి కుమారి డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పద్మావతి మాదినేని దుర్గాప్రసాద్ సునీత ఆశ్వీరదించారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామం వై.జంక్షన్లో భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రేసు విజయ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయవాది ఆరెంపాపారావు మాట్లాడుతూ... 1/70 చట్టం, పెసా చట్టం,శీది,శీగి ఎట్రాసిటీ చట్టాలు గురించి ప్రసంగించారు.అలాగే ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయ భూమిని వ్యాపార భూములుగా మార్చడానికి ఎలాంటి హక్కులు ఉండవని అలా చేసే అధికారులపై చట్టాదిక్కారం కింద కేసువేయవచ్చని తెలియజేశారు.అలాగే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పోడు భూముల గురించి ఆదివాసీలపై దాడులు నిర్వహించడం గ్రామం సభను ఎద్దేవా చేసినట్లేనని, వారి చర్యలు కోర్టు లో చెల్లవని ఆ రకంగా దాడులు చేసే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులపై కోర్టు లో కేసులు వేయొచ్చని తెలిపారు. అనంతరం ప్రముఖ ఆదివాసీ



నాయకులు ముర్రం వీరభద్రం,వర్సా ముద్దరాజు, తెల్లం రామకృష్ణ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో ఏజెన్సీ పటేల్ పరిషత్ అధ్యక్షుడు రేసు ఆదినారాయణ మూర్తి,మాజీ ఎంపిపి రేసులక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెల్లం హరికృష్ణ, న్యాయ వాదులు కొర్సా నరేష్,కారం రమేష్, గ్రాపటేల్లు రేసు వీరాస్వామి, తెల్లం భీమయ్య , మహిళా అధ్యక్షురాలు శీలం దుర్గా మరియు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల భవనం ప్రారంభం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

తుమ్మగూడెం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని శనివారం ఏకలవ్య పాఠశాలల ఓఎస్డి ( ప్లానింగ్ ) ఆర్.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులంతా సమన్వయంతో పనిచేసి ఈ భవనం ద్వారా విద్యను అభ్యసించి మొదటి సారిగా 12వ తరగతి బోర్డు ఎగ్జామ్స్ రాయబోతున్నటువంటి విద్యార్థులు నూరు శాతం సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు కావలసిన వైద్య పరమైన పరికరాలు 90 శాతం వచ్చేసాయని, మిగతా 10 శాతం పరికరాలు మరో వారం రోజుల్లో వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపల్ విజయేందర్ సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగించాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** సిపిఎం మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన స్థానిక సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పిలుపునిచ్చారు.శనివారం వై.వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. భద్రాచలం పట్టణంలోని నివాస ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ నిర్వహించిన పాదయాత్ర,సమస్యలపై అధ్యయన యాత్ర ల సందర్భంగా పార్టీ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో స్థానిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పరిష్కరించడంలో నిమ్మకు నీరెత్తినట్లు



వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గుర్తించిన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రజలను సమీకరించి వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి ్మ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, సిహెచ్ మాధవరావు, కోరాడ శ్రీనివాసరావు, కనక శ్రీ, సంద్ర భూపేంద్ర, ఎస్ డి ఫిరోజ్, చాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల సంఘంలో చేరండి

## - సొసైటీ చైర్మన్ పరుచూరి రవి కుమార్

**చర్ల, నవంబర్ 15, (ప్రభాతవార్త):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టంగా సహకార సంఘాలను నీశివీ (రైతు ఉత్పత్తిదారుల సంఘము) ఏర్పాటు చేసిందని పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్ అన్నారు.శుక్రవారం రాత్రి గుంపెన గూడెం రాళ్లగూడెం గ్రామాలలోని రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు.మన రాష్ట్రంలో 311 సహకార సంఘాలు ఎన్నికైయ్యాయని అందులో మన జిల్లా నుండి చర్ల సొసైటీ ఎన్నిక కావడం గర్వకారణం అన్నారు.మన సంఘంలో రైతుల ఒక్కొక్కరి దగ్గర 2 వేల రూపాయల డిపాజిట్ చెయ్యాలని అలా 750 మందిని సభ్యులు చేరాలని రైతులు జమ15లక్షలకు ప్రభుత్వం మరో 15లక్షలు గ్రాంటుగా జమచేస్తుందన్నారు. ఈ నిధులతో రైతు సంబంధిత వ్యాపారం చేసి రైతులకు దాని నుండి వచ్చిన లాభములను ఈ 750 మందికి పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. రైతులు చెల్లించిన ధనం రైతుకే చెందుతుందని అన్నారు.ఈ



ఎప్‌పీవోల నిర్వహణకు ఇతర ఖర్చులు పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.అవసరమైతే రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు, డ్రోన్స్, ప్యాడిడ్రయర్స్ వంటివి వ్యక్తిగతంగా కొనుగోలు చేసుకోనలేని వారు సామూహిక పద్ధతిలో ఏర్పాటు చేసుకొని మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకు పని చేయించుకొని రైతులు లబ్ది పొందవచ్చును. అలాగే రైతు ఉత్పత్తులకు అనగా మిర్చి మొక్కజొన్న పత్తి వరి లాంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యము ఆన్ లైన్ ద్వారా పొందవచ్చును ఇటువంటి ఎన్నో లాభాలు ఉన్నాయని కాబట్టి రైతులు నీశివీ నందు సభ్యులను చేరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

**చర్ల, నవంబర్ 15,( ప్రభాతవార్త ) :**



మండల పరిధిలోని దేవానగరం వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో దాతల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ



అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.దాతలు గోసంగి సాంబశివరావు ( సాంబ) గడ్డం సాయిబాబు పలక రమేష్ బొజ్జా బబ్లూ ఆర్.ఎస్ కిరాణా రావులపల్లి అనీల్ కుమార్ వందె శ్రీమూర్తులు యలమల దుర్గా ప్రసాద్ పాపిన గంగాధర్ యడారి భూపతి సహకారంతో ఈ అన్నదానం విజయవంతం అయ్యింది.అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏఎంసీ కార్యాలయంలో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు...

**సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త:**



సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో చైర్మన్ ఆనంద్ బాబు కేకు కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అందరికీ కేకు పంచ్ పెట్టారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది రైతులు హాజరైయ్యారు.

# అమ్మాయిలు కరాటే నేర్చుకోవాలి

## - కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 15:**



ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని, అమ్మాయిలు కరాటే నేర్చుకోవాలని మణుగూరు డిఎస్పి వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శనివారం తన కార్యాలయంలో ఇటీవల నల్గొండ జిల్లా దేవరకొండ లో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి పతకాలు అందుకున్న మణుగూరు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మణుగూరు విద్యార్థులు బ్లాక్ బెల్ట్ కటా బాలికల విభాగంలో గూగులోత్ రిషిక, బ్రౌన్ బెల్టు బాలుర విభాగంలో నామా విగ్నేష్, బ్లూ బెల్ట్ బాలికల విభాగంలో గూగులో దృవిక బంగారు పతకాలు సాధించిన ట్లు, వైట్ బెల్ట్ బాలికల విభాగంలో గంగపురి సాత్విక ద్వితీయ బహుమతి, గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థులు విశాల్ వర్మ, ఆదిత్య దొర, గౌత మ్, ఇస్సాక్, శ్రీ నిశాంత్, నాగ విగ్నేష్ గోల్డ్, వెండి బ్రౌంజ్ మెడల్స్ సాధించినట్లు మణుగూరు లేడీ సీనియర్ కరాటే మాస్టర్ కాశిమల్ల పద్మ తెలిపారు.

# 10వ తరగతి విద్యార్థులకు చిరాగ్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ వితరణ

**జూలూరుపాడు ప్రభాతవార్త నవంబర్ 15:** జూలూరుపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 42 మంది విద్యార్థులకు చిరాగ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎన్నారై కొత్తగూడెం సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్ వితరణ చేశారు. ఆ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతమ్మ, సంధ్యారాణి ప్రోత్సాహంతో పాఠశాల ఉపాధ్యాయురాలు శాంత కుమారి సహకారంతో రూ 12000 విలువ కలిగిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ప్రయోజకులు కావాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్షీ ్మనరసయ్య, సీనియర్ సహోపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమ, సూరపనేని శాంత కుమారి, నంద్రు గురుమూర్తి, గుడిపూడి వెంకటేశ్వర్లు, ఉమా మహేశ్వరి, లలిత, అరుణకుమారి, బోడా కృష్ణ, ప్రతాపరెడ్డి, ఉదయ సేత్, ఉపేంద్రమ్మ,



## ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బిర్సా ముండా జయంతి వేడుకలు.



ఏన్కూరు, నవంబర్ 15, ప్రభాత వార్త : బిర్సా ముండాను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవా లని పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు డిఎస్. నాగేశ్వరరావు కోరారు.మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠ శాలలో బిర్సా ముండా150వ.జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆ పా ఠశాల ప్రాంగణంలో బిర్సా ముండా చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వే సి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పా ఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బిర్సా ముండా ఒకగొప్ప ఆదివాసి గిరిజన నేత అని..స్వాతంత్ర్య సమరయోధుడు..ధర్మ బోధకి ప్రతీకగా నిలిచారని అన్నారు.బ్రిటిష్, జమీందారుల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాపురుషుడు ఆయన అన్నారు.హక్కులు..సంప్రదాయాల పరి రక్షణకు ఐక్యంగా ఉండాలని..విద్య..ఆధ్యాత్మికత.. ఆరోగ్యం గురించి ప్రబోధించి న గొప్ప నాయకుడని ఆయన అన్నారు.అడవిని.. ఆదివాసుల్ని..దోపిడీ చేస్తున్న బ్రిటీ ష్ పాలనా దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడని బిర్సా ముండా అని ఆయన కొనియాడారు.సామాజిక మార్పు పట్ల అవగాహన పెంచే ఆయన గిరి జన ప్రజల కోసం ఒక ఆధ్యాత్మిక నాయకుడిగా ఎదిగాడని..ఆయనను చాలా మం ది ధర్తీ ఆభా(భూమాత కొడుకు) అని పిలిచేవారని ఆయన అన్నారు.అనంతరం పా ఠశాలలో విద్యార్థులు చేసినసంస్కృతిక కార్య క్రమాలు ఎంతగానో పలువురిని అల రించాయి.వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.రవి,ఉపాధ్యా యులు బి.శోభన్,బి.రవి, కె.శ్యామల,వి.రమేష్, బి.సింగ్యా,ఏ సుస్మిత,డి.వెంకటరమణ, జె.నాగేశ్వరరావు, చం దర్ రావు,టి.హరియా నాయక్,డి.ఉష శ్రీ,సౌందర్య,విద్యార్థులు, తదితరులు పాల్గొ న్నారు.

## దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు

పెద్దవూర, నవంబరు15 ప్రభాతవార్త

పత్తి రైతులు దళారుల చేత మోసపోకుండా సీసీఐ కేంద్రంలో పత్తి విక్రయాల కోసం ప్రభుత్వం కపాస్ కిసాన్ యాప్ అమలు చేసిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ అన్నారు. శనివారం పత్తి పంట సాగు చేసిన రైతులు తమ ప్రత్తి పంటను పత్తి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలంటే కపాస్ కిసాన్ యాప్లో ముందుగా స్లాట్ బుక్.. చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఏ మిల్లుకు ప్రత్తి పంటను తీసుకెళ్దాం అనుకుంటున్నారో ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుని తీసుకెళ్లాలి. ఒక వేళ స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి వెళ్లలేకపోతే స్లాట్ రద్దు కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఒక వేళ ఏఈవో దగ్గర పంటల నమోదు అయి కూడా స్లాట్ బుక్ కాకపోతే రైతుల మొబైల్ నంబర్ ని మీ ఏఈవో దగ్గర అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. 1511 2025,16112025 తేదీలలో పెద్దవూర రైతు వేదికలలో ఏ ఈ ఓలు అందుబాటులో ఉండి ప్రత్తి పంటను అమ్ముకోవడానికి స్లాట్ బుక్ చేస్తారు. పెద్దవూర మండలం లోని ప్రత్తి రైతులు ఈ రెండు రోజులు రైతు వేదిక ల దగ్గరికి వచ్చి స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు.

## జీవన శైలి మార్పులతో మధుమేహం నియంత్రణ

### మధుమేహం సైలెంట్ కిల్లర్ ప్రతి రోజు అరగంట నడవాలి

### చిరుధాన్యాలు తీసుకోవటం ద్వారా మధుమేహం నియంత్రణ సాధ్యం





కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త: జీవన శైలి మార్పులతో మధుమేహం నునియంత్రించవచ్చునని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన అన్నారు.ప్రపంచ మధుమేహం దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కామేపల్లిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం అవ గాహన ర్యాలీ నిర్వహించారు.వైద్యశాల లో మధుమేహంపై ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు చేశారు.అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.ఆరో గ్యపరమైన సలహాలు,సూచనలు కూడాచేశారు.అనంతరం డాక్టర్ చందన మా ట్లాడుతూ మధుమేహం సైలెంట్ కిల్లర్ అన్నారు.రోజు అరగంట నడవడం, వైట్ రైస్ తగ్గించటం,చిరుధాన్యాలను తీసుకో వడం ద్వారా షుగర్ వ్యాధి నియంత్రణ సాధ్యమన్నారు.పిల్లల్లో షుగర్ వ్యాధి పెరు గుతున్నందున ఫోన్ వాడకాన్ని తగ్గించా లని కోరారు.ప్రతి ఒక్కరు బ్లడ్ షుగర్ చెక్ చేయించుకోవాలని సూచించారు.మధు మేహ వ్యాధి వచ్చిన వారు భయపడాల్సి న పనిలేదని దానిని నియంత్రణలో ఉం చుకోవచ్చని అన్నారు.ప్రజల జీవనశైలి, ఆ హారపు అలవాట్లు,శరీరక శ్రమ లేకపోవ డం,మానసిక ఒత్తిడి వల్ల ఈ వ్యాధి రావ డానికి ఆస్కారం ఉంటుందని వెల్లడించా రు.145 మందికి డయాబెటిక్ పరీక్షలు ని ర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు. పంపిణీ చేసినట్లు వివరించా రు.ఈ కార్యక్రమంలో హెచ్ఈవో కె.వెంక టేశ్వర్లు, హెచ్ఎస్ లు రాధాకృష్ణ ,నరేంద్ర నాయక్, స్టాఫ్ నర్స్ పుష్పలత,హెల్త్ అసి స్టెంట్లు జి.తిరుమలయ్య, ఎస్.శ్రీనివాస్, జి.రాంబాబు,మల్లికార్జున్,ఎ.శ్రీనివాన్, ఏఎన్ఎంలు వెంకటరమణ,ఉష,ఫార్మ సిస్ట్ కొత్తపల్లి కృష్ణారావు,ఎల్టి కల్లూరి ఉమామహేశ్వరరావు,ఆయుర్వేద విభాగా నికి చెందిన ఫార్మసిస్ట్ విజయ శంకర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలి.



త్రిపురారం, నవంబర్ 15. ప్రభాతవార్త: వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు సామాజికపరంగా తమ హక్కుల కోరకు ఐక్య పోరాటం చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన ఆర్యవైశ్య భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ సలహాదారు మంచి కంటి సుధాకర్, అధ్యక్షులు పోలిశెట్టి రామకోటయ్యలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ సభ్యుల దాతల సహకారంతో నూతన భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తేలుకుట్ల నరేష్, సాయి, యాదగిరి, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, అశోక్, కోటేశ్వరరావు, నరేందర్, గుండా శ్రీను, రామస్వామి తదితరులున్నారు.

## పోరాట ఉద్యమాల చరిత్ర కమ్యూనిస్టులది

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త :దేశ స్వాతంత్రం పోరాటంతో పాటు ప్రజా, కార్మిక, కర్షక ఉద్యమాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని సిపిఐ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు లు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణ సిపిఐ పార్టీ కార్యాలయం లో పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్స వాల కరపత్రాన్ని స్థానిక నాయ కులతో కలిసి వారు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 15 నుండి 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రచార జాతాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గద్వాల నుండి ప్రారంభమయ్యే పార్టీ ప్రచార జాతాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎం బాలనరసింహులు పాల్గొంటారని, ఈ జాత నవంబర్ 20 న హుజూర్ నగర్ కు చేరుకుంటుం దని తెలిపారు. అట్టడుగు పేద బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం, వారి సమానత్వం కోసం, దోపిడి, హింస నుండి కాపాడడం కోసం కమ్యూనిస్టుల ఉద్యమాలు, పోరాటాలు, చేసిన త్యాగాలు జాతి ఏనాటికి జాతి మరవద న్నారు. డిసెంబర్ 26న ఖమ్మం లో నిర్వహించే బహిరంగ సభలో కమ్యూని స్టుల చరిత్రను ప్రజల కు యువతకు తెలియజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపి ఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కా ర్యవర్గ సభ్యులు కంబాల శ్రీని వాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, దొంతగా ని సత్యనా రాయణ, యల్లావుల రమేష్, చేన్నగాని సైదులు, జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, జక్కుల రమణ తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరపరిపాల దినోత్సవం



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 15: హాలియా మున్సిపాలిటీలోని శ్రీ శ్లోక స్కూల్ లో శనివారం స్వ పరిపాలనపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగావిద్యార్థులు ఎమ్మెల్యేగా కు. శాన్విక, కలెక్టర్గా శి. శ్రీజ, జాయింట్ కలెక్టర్గా. శి. లాస్య, దీనివీ గా ళి. అశ్విత్, లీనివీ గా ళి. అక్షి త్, ప్రధానోపాధ్యాయులుగా జు. గ్రేసీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. విద్యార్థులు ఈ ఒక్కరోజు వారు చేసినటువంటి పాలనను వారు నిజజీవితంలో ఇట్లాంటి గొప్ప స్థాయిలో ఉండాలని వారి యొక్క అనుభూతిని ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో తమకలను నిజం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోకా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కూకుడల ఆంజనేయులు గారు ప్రత్యేకంగా తెలియచేసి వారు గొప్ప స్థాయిలో ఉండాలని దేశ భవిష్యత్తులో వారి యొక్క పాత్రను పోషించాలని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు, పాఠశాల డైరెక్టర్లు గుజ్జరి నవీన్ కుమార్, కుకడాల నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చిల్లేపల్లిలోని రైస్ మిల్లులో తూకంలో అవకతవకలు

### .... ట్రాక్టర్ కు 95 కిలోల తక్కువతూకం ....... రైతుల ఆగ్రహం

నేరేడుచర్ల నవంబర్ 15 ప్రభాతవార్త నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలోని అవనీ రైస్ మిల్లులో రైతులు విక్రయించిన దాన్యంతూకంలో శనివారం అవకతవకలు జరిగినట్లు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, రైతుల వివరాల ప్రకారం కొండ ముసలయ్య తదితర రైతులు మిల్లులో అమ్మడానికితెచ్చిన ధాన్యాన్ని మిల్లు ఆవరణలో ఉన్న వే బ్రిడ్జిలో తూకం వేయగా 7880 కిలోలు రాగా ధర గిట్టుబాటు కావడం లేదని అదే ట్రాక్టర్ ను మరొక మిల్లుకు తీసుకొని వెళ్లగా 7975 కిలోల తూకం వచ్చి 95 కిలోల తేడా ఉన్నట్లు గుర్తించారు, తాము ఆరుగాలం శ్రమించి పెట్టుబడులు పెట్టి పండించిన పంట మిల్లుకు తీసుకొని రాగా ఒక్కొక్క ట్రాక్టర్ కు సుమారు ఒక క్వింటా దాన్యం తూకం తక్కువ చూపించి రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ విషయంపై స్థానిక ఎస్ఐ రవీందర్ కు సమాచారం ఇవ్వగా ఆయన వెంటనే మిల్లుకు రాగా రైతులు వే బ్రిడ్జి తూకాల స్లిప్పులను చూపించి తూకంలో తేడాను వివరించారు, ఎస్ఐ వే బ్రిడ్జి స్లిప్పులను పరిశీలించి రైతులతో మాట్లాడి తూనికల కొలతల అధికారితో తూకంలో గల తేడాలను నిర్ధారణ చేపించి అనంతరం విచా రణ చేసి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు,

# ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవ ర్యాలీ

బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్ నందు శనివారం మధుమేహ వ్యాధి అవగాహన కొరకు ర్యాలీ తీయటం జరిగిందివివిధ గ్రామాల నుండి వచ్చిన డయాబెటిస్ వ్యాధిగ్రస్థులకు మధుమేహ వ్యాధి పై అవగాహన, రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , వచ్చాక పాటించ వలసిన ఆహార నియమాలు గురించి జిల్లా కేంద్రం నుండి వైద్య నిపుణులు లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమం కు వచ్చిన పబ్లిక్ తో కలెక్టర్ గారు స్వయం గా మాట్లాడతారు మరియు ఏవైనా సందేహాలు ఉన్న యెడల వ్యక్తులు కూడా ప్రశ్నలు అడిగి సమాధానం తెలుసుకొనే




సౌలభ్యం కూడా కల్పించటం జరిగింది. అనంతరం పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటం జరిగింది.

# జిల్లాస్థాయి అండర్ 17 కోకో ఛాంపియన్స్‌గా మధిర

మధిర నవంబర్ 15 ప్రభాతవార్త :

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కో కో పోటీలలో మధిర మండల విద్యార్థులు ఛాంపియన్స్ గా నిలిచారు. శనివారం వి.ఎం. బంజర లోని జడ్‌పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్–17 బాలుర కోకో పోటీలలో మధిర మండల జట్టు అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా ఛాంపియన్లుగా నిలిచింది. ఫైనల్ పోరులో మధిర మండలం జట్టు తో తలపడిన తిరుమలపాలెం క్రీడాకారులు తమ ప్రతిభ కౌశల్యాన్ని ప్రదర్శించారు. ఉత్కంఠభరితంగా ముగిసిన పోరులో మధిర విజేతగా నిలిచింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో విజేత క్రీడాకారులకు ట్రోఫీని



ప్రదానం చేశారు. ఈ విజయానికి కోచ్, మేనేజర్లుగా సైదులు, ప్రవీణ్, కోటి, అనురాధ కీలక పాత్ర పోషించారు. ..ఎస్.జి.ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ మరియు మధిర మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. చిన్ని, సీనియర్ వ్యాయామ చైతన్య విజేత జట్టును అభినందిస్తూ, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వేంసూర్‌లో ఘనంగా మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు

వేంసూర్, నవంబర్ 15, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా.రాగమయి దయానంద్ ఆదేశాలతో వేంసూరు మండలంలోని మర్లపాడు లో శనివారం రోజు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుక వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎండి. ఫైజుద్దీన్, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, వెల్ది జగన్మోహనరావు, గడపర్తి శ్రీనివాసరావు, మల్లెలి నరసింహారావు మేడా వెంకటేశ్వరరావు రామారావు కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లారావు యర్రా సత్యం నాగులు రామిరెడ్డి కరుణాకర్ రెడ్డి



మండల బీసీ సెల్ అధ్యక్షులు కోట సత్యనారాయణ, గన్నేని సురేష్ మట్ట దయానంద్ యువసేన అధ్యక్షులు ఫక్రుద్దీన్, మాజీ జెడ్పిటిసి బొమ్మ బోయిన. వెంకటేశ్వరరావు, మందపాటి కేశవరెడ్డి వంట్లా చంటి, రమేష్ పుచ్చకాయల సత్యనారాయణ, సునీల్, బాబుజి ఎల్ఐసి వెంకటేశ్వరరావు కుక్కపల్లి. రాజేష్ ఈశ్వర చారి మోహన్ రావు నున్నా రంగారావు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల జన్మదినం సందర్భంగా ఉచిత మెగా నేత్ర శిబిరం

కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:



సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకలు కల్లూరు కళ్యాణ టీటీడీ మండపం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించి తిరువూరు శంకర నేత్ర వైద్యాలయం వారి చే చిత మెగా కంటి వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు.



ఈ శిబిరాన్ని డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, యూత్ కాంగ్రెస్ కల్లూరు మండలం అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు, లక్కి నేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, తోటకూర శేషగిరిరావు, క ల్లూరు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 బాలుర ఖోఖో విజేత మధిర

పెనుబల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 బాలుర ఖో ఖో పోటీలను మండల కేంద్రం లోని పి.ఎం.శ్రీ వీ.ఎం. బంజర్ పాఠశాలలో శనివారం పోటీలను నిర్వహించినారు. శనివారం పెనుబల్లి మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస యాదవ్ మరియు మండల విద్యా అధికారి శ్రీ సత్యనారాయణ లు పోటీలను ప్రారంభించారు. 20 మండలాలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వారి వారి స్థాయిలో ప్రతిభను ప్రదర్శించారు . ఈ పోటీల్లోమొదటి బహుమతి మధిరమండలం, ద్వితీయ బహుమతి తిరుమలయపాలెం మండలం, తృతీయ బహుమతి ఖమ్మం సౌత్, నాల్గవ స్థానంలో బోనకల్లు మండల విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనపర్చి జిల్లాకు మంచి పేరు



తేవాలని కోరారు. ఈ కార్యక్రమానికి భోజన సహకారం అందించిన సన్రైజ్ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం వారు శ్రీ యలమర్తి కిరణ్ గారికి మరియు ఆర్థిక సహకారం అందించిన దాతలకు మండల విద్యా అధికారి శ్రీ సత్యనారాయణ మరియు పి. డి. బండిరాము లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీ యాసా రామారావు మండలంలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం మండల కార్మికురాలు మృతి

**కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిధిలోని



పుల్లయ్య బంజర గ్రామంలో దొంగల ఈశ్వరమ్మ (60) శనివారం ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందింది. ఆమెకు నలుగురు పిల్లలు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల ఏ ఐ టి యు సి నాయకులు దామాల దయాకర్ రావు, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పాగా సత్యవతి, కంభంపాటి వెంకటలక్ష్మి ్మ, లు ఆమె భౌతిక దేహమును సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారము అందించడంలో విశేషమైన కృషి చేసిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రకారము పోషకాహారం అందించి గ్రామస్తుల మన్ననలు విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మన్ననలు పొంది ఆదర్శంగా ఉందని అన్నారు. వారితోపాటు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చరవాణిలో పరామర్శించారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు ఆమె భౌతిక దేహమును సందర్శించి కుటుంబంలో ఉన్న వారిని ఓదార్పును ధైర్యాన్నిచ్చారు.

# వివాహిత మృతి

కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:

కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన బండి నాగమణి ( 26 )భర్త శ్రీను వాసరావు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేయడంతో నాగమణి గురువారం మృతి చెందినట్లు , తల్లి ఫిర్యాదు మేరకు ఆమె భర్త బండి శ్రీనివాసరావు అత్త తిరుపతమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిత తెలిపారు. ఈ సంఘటనా స్థలాన్ని ఎస్పై, సీఐ, ఎసిపిలు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టినట్లు ఎస్పై తెలిపారు.

# అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

**- గూడెల్లో జై ఆదివాసి... జై జై బిర్సా ముండా**

**అంటూ గిరిజనుల నినాదాలు**

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:

బ్రిటీష్ వలసవాదానికి వ్యతిరేకంగా గిరిజనుల ప్రతిఘటనలో కీలక పాత్ర వహించి. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో గొప్ప వ్యక్తిత్వంగా నిలిచి. గిరిజన మహా నాయకుడిగా బిర్సా భగవాన్ గా పేరొందిన బిర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకుని. అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహాలక్ష్మి ్మ ఆధ్వర్యంలో బిర్సా చిత్రపటానికి పూలమాలవేసి. జయంతి కార్యక్రమంను శనివారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీ సెక్రటరీల సమక్షంలో గిరిజన నాయకుడు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి. ఆదివాసీల ఐక్యత నినాదాలతో జయంతి వేడుకలు గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. జయంతి కార్యక్రమాల్లో ఎంపీఓ షబ్నా, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, సెక్రటరీలు సతీష్, సురేష్, నాగేశ్వరరావు, నరేష్, వెంకటేష్, సురేష్, శాంతి, గురునాథం, పటాన్ యూనిస్ ఖాన్, బాలాజీ, గిరిజన నాయకులు సవలం ప్రకాష్, తాటి రామచంద్రరావు, మడివి నాగేంద్రబాబు , తాటి మురళీ, కారం శివ, కొర్సా నాగరాజు, కుంజా వెంకట్, కురం శ్రీను, సవలం గోపి, కారం రవి, గ్రామపంచాయతీల సిబ్బంది, ఆశా వర్కర్లు, పలువురు గిరిజన నాయకులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

